సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం



e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 19 అక్టోబర్ 2022 బుధవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 242


# సైకోబ్యాచ్‌కి ఇక చుక్కలే!

- రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు లేవు
- ప్రజల తరపున పోరాడతాం, నిలదీస్తాం...
- మెడలు వంచుతాం: చంద్రబాబునాయుడు
- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం మా తక్షణ కర్తవ్యం
- ఇందుకోసం ఎన్నిసార్లయినా కలుస్తాం: పవన్ కళ్యాణ్



4,5





## ట్వీట్ పెడితేనే తాడేపల్లి పిల్లికి తడిచిపోతోంది!

- ఎన్ని కేసులు పెట్టుకుంటావో నీ ఇష్టం జగన్‌రెడ్డీ
- కడపలో యువనేత నారా లోకేష్

6

## అమరావతి రైతులపై వైసిపి పేటిఎం బ్యాచ్ దాడి!

- వీధిరౌడీలా దూసుకొచ్చిన ఎంపి భరత్
- దగ్గరుండి వైసిపి పేటిఎం బ్యాచ్‌తో రాళ్లు, కుర్చీలు వేయించిన ఎంపి
- రాజమండ్రి వాసుల మద్దతుతో ముందుకు సాగిన రైతులు

7



# మహాపురుషుడి మైలురాళ్లు

## కర్ఫ్యూ రహిత నగరం



మత కల్లోలాలతో
కర్ఫ్యూ నగరంగా ఉన్న
హైదరాబాద్‌ను
కర్ఫ్యూ రహిత నగరంగా
చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## పాఠశాలలకు ప్రహరీ గోడ

విద్యార్థుల రక్షణ, పాఠశాల
స్థలాలు అన్యాక్రాంతం
కాకుండా నాడే 21,249
పాఠశాలలకు ప్రహరీగోడల
నిర్మాణం చేశారు
మన చంద్రన్న

- టి.డి. జనార్థన్



ప్రజాస్వామ్యాన్ని
కంటికి రెప్పలా
కాపాడటం
మా తెలుగుదేశం పార్టీ
పవిత్ర కర్తవ్యం
#100YearsOfNTR #NTRLivesOn




మైనారిటీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : దుల్హన్ పథకం కింద రూ.లక్ష సాయం
117
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
మూడున్నరేళ్ల నుంచి అమలు చేయలేదు. ఇప్పుడు కొత్తగా 10వ తరగతి పాస్ అంటూ అనేక నిబంధనలు
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా బతికే పరిస్థితులు లేవు!

## ప్రజల తరపున పోరాడతాం, నిలదీస్తాం... మెడలు వంచుతాం: చంద్రబాబునాయుడు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - విజయవాడ)

రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు లేవు... రాజకీయ పార్టీలుగా ప్రజలతరపున పోరాడతాం, నిలదీస్తాం, ప్రభుత్వం మెడలు వంచుతామని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు సింహగర్జన చేశారు. విజయవాడ నోవా టెల్‌లో పవన్ కళ్యాణ్‌కు సంఘీభావం తెలిపిన అనంతరం హోటల్ వెలుపల చంద్రబాబునాయుడు మీడియాతో మాట్లాడుతూ... 40సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా. ఒక రాజకీయపార్టీ అధ్యక్షుడిగా పవన్ కళ్యాణ్ విశాఖపట్నం వెళ్తే దారుణంగా ప్రవర్తించారు. ఆయనను తిరగనీయకుండా చేయడం కోసం దాడులు చేయడమేగాక, కేసులు బనాయించారని అన్నారు. పవన్ కళ్యాణ్ ఫ్లయిట్ దిగినప్పటినుంచి హోటల్‌కు పోయే వరకు వేధింపులకు గురిచేశారు. ఆయన వెళ్లే దారిలో లైట్లు ఆపేశారు. కావాలని ఒక పోలీసు అఫీసరు కారెక్కి...ఎక్కడికక్కడ కట్టడిచేశారు. ఉన్మాదిపాలనలో పైశాచికానందం కోసం ఇలా చేస్తున్నారు. వందలాది పోలీసులను పెట్టి రాత్రంతా హోటల్‌లో భయంకరమైన పరిస్థితులు కల్పించారు. 41ఎ నోటీసు ఇచ్చి విశాఖ నుంచి ఉన్నఫళంగా పంపారు. పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్ర పౌరుడుకాదా? అయనకు రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే హక్కులేదా? రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు లేవు. ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. మా మనోస్థయిర్యాన్ని దెబ్బతీయడం కోసం వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. అదేమని ప్రశ్నిస్తే ఎదురు కేసులు పెట్టి జైలులో పెడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అపహాస్యం చేస్తున్నారు. వైసిపి సైకో ప్రభుత్వ వేధింపులు తాళలేక చాలామంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొంది.

### వైసిపి లాంటి నీచమైన పార్టీని జీవితంలో చూడలేదు!

పవన్ కళ్యాణ్‌కు సంఘీభావాన్ని తెలియజేసేందుకు ఇక్కడకు వచ్చా. నా రాజకీయ జీవితంలో చాలా రాజకీయ పార్టీలు చూశా. ఇంతమైన నీచమైన, దారుణమైన పార్టీని జీవితంలో చూడలేదు. మా ఆఫీసుపై దాడి జరిగి ఏడాదైనా ఇప్పటివరకు బాధ్యులపై కేసు పెట్టలేదు. పైగా మావారిపై తిరిగి మావాళ్లపైనే కేసు పెట్టే పరిస్థితికి వచ్చారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? ముందు రాజకీయ పార్టీల మనగుడ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం. ఓట్లు ఎవరికి వేయాలో తర్వాత ప్రజలు నిర్ణయించుకుంటున్నారు. విశాఖలో పవన్ కళ్యాణ్ మీటింగ్ పెట్టడం తప్పా? ముఖ్యమంత్రి మమ్మల్ని తిట్టించి పైశాచికానందం పొందుతున్నారు. ఆ ఆనందం శాశ్వతం కాదు.

### అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడతా!

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడతా. ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే మాఉమ్మడి లక్ష్యం. పోలీసువ్యవస్థకు విజ్ఞప్తి చేస్తున్నా.కొంతమంది పోలీసులు దారుణంగా ప్రవర్తిస్తున్నారు. మేం బయటకువస్తే ఆంక్షలు, నిర్బంధాలు విధిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదు. పద్ధతి మార్చుకోకపోతే మిమ్మల్ని కూడా వదిలిపెట్టను.అన్నిరాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలకు పిలుపు నిస్తున్నా. ముందుగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం... ముందుకు రండి. రాజకీయ పార్టీలుగా ముందు మనుగడ సాగిస్తే ఎలా పోటీ చేయాలో తర్వాత నిర్ణయించుకుందాం. మీడియాకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా. భయంకరమైన సైకో పాలనలో మీరుకూడా భయభ్రాంతులయ్యారు.విజయవాడలో జర్నలిస్టు అంకబాబు పోస్టు పెడితే అర్ధరాత్రి అరెస్టు చేస్తారా? నేనే ముందుకు వచ్చి ఆయన తరపున మా వాళ్లను పంపించా.

### రాష్ట్రంలో ఎవరికైనా రక్షణ ఉందా?

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తాము ఉమ్మడి పోరాటం కొనసాగిస్తాం. ఈరోజు మీడియా కూడా బయటకు వచ్చి స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం లేదు. సామాన్యుడు రేషన్ కావాలన్నా,పట్టాకావాలన్నా అడిగే పరిస్థితి లేదు. ఎవరైనా ఆస్తి కబ్జా చేసినా పోలీసు స్టేషన్‌లో రిపోర్టుచేసే పరిస్థితులు లేవు. రాష్ట్రంలో ఏ ఆడబిడ్డకైనా రక్షణ ఉందా? తమ ఆవేదన చెప్పుకునే ధైర్యం ఉందా? ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీల కర్తవ్యం ప్రజాస్వామ్య పరిరక్షణ. ఈ లక్ష్యసాధనకు అందరూ కలసిరావాలి. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల వద్దకు వెళ్లి ఆర్థిక సాయం చేసే స్వేచ్ఛ పవన్‌కు లేదా? ప్రభుత్వం తరపున సాయం అందడంలో ఫెయిలైనపుడు మేం సొంత నిధులుసాయం చేయడానికి వెళ్తే అడ్డుకుంటున్నారు. నా విషయంలో కూడా అదే జరిగింది. నేను విశాఖ వెళితే తిరిగి టపాలో వెనక్కి పంపారు. గతంలో తిరుపతి ఎయిర్ పోర్టు నుంచి కూడా అలాగే పంపారు. పవన్ పై దాడి జరిగిందని మీరంతా మిన్నకుండా కూర్చుంటే రేపు మీపై కూడా దాడి జరగొచ్చు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో చాలా పార్టీలు చూశాం. అసెంబ్లీలో ఒకే ఒక ఎమ్మెల్యే ఓంకార్‌ను చూశా. అయన మాపై చాలా విమర్శలు చేసేవాడు. ఎప్పుడు కూడా ఆయ నను అవమానించలేదు. ఆయనను అవమానిస్తే ప్రజలను అవమానించిన ట్లుగానే భావించా.

(మిగతా వివరాలు 5వ పేజీలో)



## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం మా తక్షణ కర్తవ్యం

**మారిన పరిస్థితులకు అనుగుణంగానే రాజకీయ వ్యూహం ● ఇందుకోసం ఎన్నిసార్లయినా కలుస్తాం: పవన్ కళ్యాణ్**

రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇకపై మా పోరాట వ్యూహం కూడా మారుతుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. విలేకరుల సమావేశం పవన్ కళ్యాణ్ ఏమన్నారంటే... ప్రజాస్వామ్యం బతకాలంటే రాజకీయ పార్టీలు ఉండాలి. ప్రజాసమస్యలను రాజకీయపార్టీలే బయటకు తెస్తాయి. ప్రశ్నించే గొంతుకనే నలిపేస్తామంటే ఎలా? అన్ని రాజకీయపార్టీల నేతలపై... చివరకు బిజెపి నాయకులకుపై కూడా అన్యాయంగా కేసులు పెట్టారు. డిల్లీవెళ్లి లడ్లు ఇచ్చి ఇక్కడ బిజెపి నాయకులను కత్తులతో పేగులు బయటకు తీస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అన్నిపార్టీలు ముక్తకంఠంతో ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలి. మాపైనే అడ్డగోలుగా కేసులు పెడుతుంటే సామాన్యుడి పరిస్థితి ఏంటి? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది. ప్రజాస్వామ్యాన్ని బతికించాల్సిన తరుణమిది, ఒక్కరోజులో తేలే సమస్య కాదు... ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నిసార్లయినా కలుస్తాం. జరుగుతున్న పరిణామాలపై ఇద్దరం మాట్లాడుకున్నాం. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తూ జనసైనికులపై అన్యాయంగా కేసులు బనాయిస్తున్న సమయంలో అన్ని రాజకీయ పార్టీలు, పెద్దలు ఫోన్‌చేసి మద్దతు తెలిపాయి. తెలంగాణా నుంచికూడా జగ్గారెడ్డి,తీన్మార్ మల్లన్న, సిపిఐ రామకృష్ణ సంఘీభావం తెలిపారు. అదే క్రమంలో మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు సంఘీభావం తెలియజేయడానికి వచ్చారు. మనస్ఫూర్తిగా అయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.

# వైసిపి సైకోబ్యాచ్‌కి ఇక చుక్కలే!

- అధినేతల అపూర్వకలయికతో సైకో బ్యాచ్‌లో కలవరం
- మారిన రాజకీయ పరిణామాలతో కకావికలం
- తాడేపల్లి ప్యాలెస్‌లో అంతరంగీకులతో జగన్ భేటీ

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలయికపై వైసిపి సైకో బ్యాచ్‌లో కలవరం మొదలైంది. ఎటువంటి సంకేతాలు లేకుండా మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా ఇరుపార్టీల అధినేతలు కలవడంతో ఏం జరగబోతోందని యావత్ రాష్ట్రప్రజలు ఆతృతగా ఎదురుచూశారు. విజయవాడ నోవా టెల్ హోటల్‌లో అధినేతలిద్దరూ సుమారు గంటకు పైగా రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన, తాజాగా నెలకొన్న పరిణామాలపై చర్చించారు. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ పై వైసిపి సైకో బ్యాచ్ బూతులు లంకించుకొని వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ నైతిక స్థయిర్యాన్ని దెబ్బ తీస్తున్న తీరును ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ఈ పరిస్థితుల్లో ముందుగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు ఉమ్మడి పోరాటం అవసరమని ఇద్దరు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఇదే సమయంలో కలిసివచ్చే ఇతర రాజకీయపక్షాలను కూడా కలుపుకొని అధికారపార్టీ నియంతృత్వ పోకడపై పోరాటం కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్రంలో వారు,వీరనే తేడాలేకుండా అధికార పార్టీ అకృత్యాలను ప్రశ్నించే వారిపై వైసిపి సైకో బ్యాచ్ ఎదురుదాడికి దిగుతున్న తీరును ఇద్దరు నేతలు గుర్తించారు. విశాఖలో జరిగిన చిన్న సంఘటనను





ఆధారంగా చేసుకొని పవన్ కళ్యాణ్ పై వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు వ్యక్తిత్వ హనానికి పాల్పడుతూ గత రెండురోజులుగా వ్యవహరిస్తున్న తీరును చంద్రబాబునాయుడు తీవ్రంగా ఖండిస్తూ సమస్యలనుంచి పక్కదారి పట్టించేందుకు గత మూడున్నరేళ్లుగా వైసిపి చేసే ఇటువంటి చీప్ ట్రిక్కులనే తమపై కూడా ప్రయోగించిందని చంద్రబాబునాయుడు పవన్ కు తెలిపారు. వైసిపి సైకో బ్యాచ్ అరాచకాలను ఇకపై ఉమ్మడిగా దీటుగా ఎదుర్కోవాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఇందుకోసం రాబోయే రోజుల్లో ఎన్నిసార్లయినా కలవాలని అధినేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఇదిలావుండగా అధినేతల కలయికపై తాడేపల్లి ప్యాలెస్ లో కలకలం చెలరేగింది. అందుబాటులో ఉన్న నేతలతో ముఖ్యమంత్రి జగన్ మంగళవారం రాత్రి రహస్యంగా సమావేశమయ్యారు. వైసిపి మంత్రుల ఓవరాక్షన్, నోటిదూల వ్యాఖ్యలే ఇద్దరు నేతల కలిసేలా చేశాయని ఒక సీనియర్ నేత సిఎం వద్ద వాపోయినట్లు తెలిసింది. అయితే సంబంధిత మంత్రులను ఉసిగొల్పింది తానే కావడంతో ముఖ్యమంత్రి తేలుకుట్టిన దొంగలా ఉండపోయినట్లు సమాచారం. మొత్తమ్మీద తాజా రాజకీయ పరిణామాలు వైసిపి సైకో బ్యాచ్ ని తీవ్ర అలజడికి గురిచేశాయి. చేసిన తప్పులకు ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని ప్రజాసమస్యలపై స్పృష్టిస్తారో, ప్రతిపక్షనేతలపై ఎదురుదాడిని మరింతగా పెంచి ప్రజలతో ఛీకొట్టించుకుంటారో కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది.

## వివేకాకేసులో నిందితులతో పోలీసుల కుమ్మక్కు!

- సునీతారెడ్డి చెప్పేవన్నీ వాస్తవాలే
- విచారణ చేస్తున్న మావారిపైనే ఎపి పోలీసులు కేసుపెట్టారు
- సుప్రీం కోర్టులో సునీతారెడ్డి పిటిషన్‌ను బలపర్చిన సిబిఐ
- కేసు మరోచోటకు బదిలీపై నేడు సుప్రీం కోర్టులో విచారణ

న్యూఢిల్లీ: వివేకా హత్య కేసులో సునీతారెడ్డి చెప్పినవన్నీ నిజాలేనని సిబిఐ సుప్రీం కోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. వివేకా హత్య కేసుపై బుధవారం సుప్రీంకోర్టులో విచారణ సాగనుంది. వివేకా కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంలో సునీతారెడ్డి పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై సిబిఐ కౌంటర్ దాఖలు చేస్తూ సునీతా రెడ్డి పిటిషన్లోహ చెప్పినవన్నీ నిజాలేనని తెలిపింది.

విచారణాధి కారిపైనే నిందలుమోపుతూ కేసులు పెట్టారని తెలిపా రు. మేజిస్ట్రేట్ ముందు 164 స్టేట్మెంరట్ ఇస్తానన్న పోలీసు అధికారి శంకరయ్యకు ఏపీ ప్రభుత్వం ప్రమో షన్ ఇచ్చిందని చెప్పారు. ప్రమోషన్ తర్వాత తనపై సీబీఐ ఒత్తిడి తెచ్చి 164 స్టేట్మెరిట్ అడిగారంటూ శంకరయ్య లేఖ రాశారని సిబిఐ పేర్కొంది.

### గన్నవరం ఎమ్మెల్యే వంశీకి
## హైకోర్టు నోటీసులు

**ఎమ్మార్వో స్టాంపులు ఫోర్జరీ చేశారని యార్లగడ్డ పిటిషన్**

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 18: గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టు నోటీసులు జారీచేసింది. వల్లభనేని వంశీ ఎన్నిక చెల్లదని యార్లగడ్డ వెంకట్రావు వేసిన పిటిషన్పై హై కోర్టు విచారించింది. బాపులపాడులో ఎమ్మార్వో స్టాంపును వంశీ ఫోర్జరీ చేశారని యార్లగడ్డ వెంకట్రావు పిటిషన్ దాఖలుచేశారు. ఎమ్మార్వో నకిలీ స్టాంపుతో వంశీ, ఆయన అనుచరులు 12వేల నకిలీ ఇళ్లపట్టాలు పంచారని ఆరోపించారు.ప్రసాదంపాడు పోలింగ్ బూ త్లోన రిగ్గింగ్ చేసినట్టు పోలీసులు గతంలో ఈయనపై కేసు నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా బతికే పరిస్థితులు లేవు!

### వైసిపికి ఎవరైనా లెక్కలేదు!

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు, ప్రతిపక్షాలు, మీడియా అన్నా కూడా లెక్కలేదు. పైగా అదేమని ప్రశ్నిస్తే కులాలు, మతాలు, ప్రాంతాలరంగు పూయడం పరిపాటిగా మారింది. వారి చేసే తప్పులను ఎండగడితే ఎదురుదాడిచేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. తన సినీ జీవితంలో పవన్ కళ్యాణ్ కు ఎప్పుడు ఎదుటివారితో మాటపడే అలవాటు లేదు. ఇక్కడకు వచ్చి తిట్లు తింటున్నారు. వైసిపి అరాచకాలను మేం భరించలేకపోతున్నాం. ప్రజాస్వామ్య హితులంతా ముందుకురావాలి. ప్రజాసమస్యలను తెలుసుకునే పరిస్థితులు లేవు. ఎందుకు పవన్‌పై దాడిచేశారో చెప్పండి. ఎంపి రఘురామపై దాడిచేస్తే తొలుత నేనే స్పందించా. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వరకు నేనే ఉత్తరాలు రాశా. మేమున్నది ప్రజలకోసం... మాకే భద్రత లేనపుడు మేం ప్రజల తరపున ఎలా పోరాడగలం? ప్రజాస్వామ్య పరిరక్షణకు అన్ని రాజకీయపక్షాలకు అప్పీలు చేశా. ఎవరెవరూ స్పందిస్తారో చూస్తాం. ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేస్తాం. ముందు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటే సిద్ధాంతాలు, కార్యక్రమాలు, పొత్తులు తర్వాత. తాము చేయబోయేది న్యాయపరంగా, రాజకీయంగా ఉమ్మడి పోరాటం. ముందు రాజకీయ పక్షాలుగా మేం ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇందుకోసం రాజకీయాలకు అతీతంగా అన్ని పక్షాలు కలసిరావాల్సిన అవసరం ఉంది.

# ట్వీట్ పెడితేనే తాడేపల్లి పిల్లికి తడిచిపోతోంది!

- ఎన్నికేసులైనా పెట్టుకో... మీ ఇష్టం
- భయం మా బయోడేటాలో లేదు జగన్ రెడ్డీ
- ప్రవీణ్‌కుమార్‌రెడ్డి చేసిన తప్పేమిటి?
- బాధితులపై కేసులు రాజారెడ్డి రాజ్యాంగం స్పెషల్
- మా నినాదం అభివృద్ధి వికేంద్రీకరణ
- అమరావతి రైతులపై దాడులు సైకోయిజం
- కడప జిల్లా పర్యటనలో యువనేత లోకేష్
- ప్రవీణ్ కుమార్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కడప)

తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న పిల్లికి టిడిపి నాయకుల్ని చూస్తే వణుకు... టిడిపి నాయకులు బయట తిరిగితేనే భయపడిపోతున్నారు. టిడిపి కార్యకర్త ట్వీట్ పెడితే ప్యాలెస్ పిల్లికి తడిచిపోతోందని టిడిపి యువనేత, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. వైసిపి తప్పుడు కేసులతో కడప జైలులో రిమాండ్‌లో ఉన్న ప్రొద్దుటూరు ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని కడప జైలులో లోకేష్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జైలు వెలుపల లోకేష్ విలేకరులతో మాట్లాడు ూ... ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారు. ప్రజాసమస్యలపై పోరాడినా, ప్రశ్నించినా టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని అరెస్ట్ చేసి, అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు ఇండియన్ పీనల్ కోడ్ మర్చిపోయారు. జగన్ పీనల్ కోడ్ అమలు చేస్తున్నారు. జగన్‌రెడ్డి పాలనలో రివర్స్ పోలీసింగ్ నడుస్తుంది. బాధితులపైనే కేసులు పెట్టడం రివర్స్ పోలీసింగ్ స్పెషల్ అని అన్నారు. టిడిపికి చెందిన 60 మంది ముఖ్యనాయకులు, 5వేల మంది కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. 70మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల్ని హత్య చేసారని తెలిపారు.

## టిడిపి సీనియర్లపై కక్షసాధింపు చర్యలు

వేల కోట్ల ఆస్తిని పేద ప్రజల కోసం దానం చేసిన వ్యక్తి అశోక్ గజపతి రాజు గారు...అలాంటి వ్యక్తి పై అక్రమ కేసులు పెట్టి వేధించిన చెత్త ప్రభుత్వం జగన్ సర్కారు అని లోకేష్ మండిపడ్డారు. మా సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప కాకినాడలో ఒక పెళ్లికి వెళితే ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. అసెంబ్లీలో నిలదీస్తున్నారని మా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుపై అక్రమ కేసులు పెట్టి వేధించారు. ఇక అయ్యన్నపాత్రుడు మాట్లాడితే కేసు, నిలబడితే కేసు, కూర్చుంటే కేసు. చింతమనేని ప్రభాకర్ కారు ఎక్కితే కేసు... కారు దిగితే కేసు. ఇంకా విచిత్రం ఏంటంటే సీఎం సొంత నియోజకవర్గం పులివెందులలో నాగమ్మ అనే దళిత మహిళని చంపేస్తే కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన టిడిపి ఎస్సి నాయకులు ఎంఎస్ రాజు, అనితపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. వివేకా గారి కుటుం బానికి న్యాయం చెయ్యమని మాట్లాడినందుకు బిటెక్ రవిపై పెట్టిన కేసులకు లెక్కే లేదు. అంతర్జాతీయ టెర్రరిస్ట్ రేంజ్‌లో రన్ వే పై అరెస్ట్ చేశారు.

## ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ

కడప జైలులో ప్రొద్దుటూరు ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డిని పరామర్శించిన తర్వాత లోకేష్ అక్కడ నుంచి ప్రొద్దుటూరు వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను కలిశారు. వైసిపి కిరాయిమూకలు తమ ఇంటిపై దాడిచేసి తిరిగి తమపైనే కేసులు పెట్టారని ప్రవీణ్‌కుమార్‌రెడ్డి భార్య లోకేష్‌కు తెలిపారు. వైసిపి తప్పుడు కేసులకు భయపడాల్సిన పనిలేదని, యావత్‌పార్టీ మీకు అండగా ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు.

## ప్రవీణ్‌కుమార్‌రెడ్డి చేసిన తప్పేమిటి?

ప్రొద్దుటూరు టిడిపి ఇంఛార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి చేసిన తప్పేంటి? ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేసారని లోకేష్ నిలదీశారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడటమే ప్రవీణ్ చేసిన తప్పా? కడప స్టీల్ ఫ్యాక్టరీ కోసం పోరాడిన వ్యక్తి ప్రవీణ్ రెడ్డి. ప్రవీణ్ ఇంటి పై దాడి చేసింది వైసిపి రౌడీలు, రాళ్లు వేసింది వైసిపి రౌడీలు. పోలీసులు అరెస్ట్ చేసింది ప్రవీణ్ కుమార్ రెడ్డిని. రాజారెడ్డి రాజ్యాంగంలో ముద్దాయిలను వదిలి బాధితులను అరెస్ట్ చేయడం కామన్. అందుకే ఏపీలో నడుస్తుంది రివర్స్ పోలీసింగ్ అంటున్నాను. ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే పేరు రాచమల్లు ప్రసాద్ రెడ్డి కాదు రాచమల్లు బెట్టింగ్ రెడ్డి. నియోజకవర్గంలో భారీగా ఇసుక దోపిడీ చేస్తున్నారు. ప్రొద్దుటూరు కేంద్రంగా నడుస్తున్న క్రికెట్ బెట్టింగ్ మాఫియా కి రాచమల్లు బెట్టింగ్ రెడ్డి డాన్. బెట్టింగ్ దందా నిర్వహించే వాళ్ళ నుండి కోట్ల రూపాయిల షేర్ ఎమ్మెల్యే కి వెళ్తుంది. బావమరిది బంగారురెడ్డి తో కలిసి భారీ దందాలు చేస్తున్నారు. దందాలు, సెటిల్ మెంట్లకు ఎమ్మెల్యే రాచమల్లు పోలీసులను వాడుకుంటున్నారు. ప్రొద్దుటూరులో రాచమల్లు బెట్టింగ్ రెడ్డి కలక్షన్ ఏజెంట్లుగా పెట్టుకున్న 9 మంది కానిస్టేబుళ్లను ఉన్నతాధికారుల బదిలీ చేస్తే వారే కావాలని రాష్ట్ర సచివాలయానికి వెళ్లి ఒత్తిడితెచ్చి మరీ వెనక్కి తెచ్చుకున్నారు. రెండేళ్ల కిందట ప్రొద్దుటూరు టిడిపి నేత నందం సుబ్బయ్యను హత్య చేసిన కేసులో ఎమ్మెల్యే ఆయన బావమరిది పై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు కేసు నమోదు చేయలేదు.

## భయం మా బయోడేటాలో లేదు!

భయం మా బయోడేటాలో లేదు...ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకోమని లోకేష్ ముఖ్యమంత్రి జగన్ కు సవాల్ చేశారు. రాష్ట్రంలో ఎవరికి స్వేచ్ఛ లేదు. పవన్ కళ్యాణ్ కార్యక్రమాన్ని అడ్డుకోవడం, ఆయన బస చేస్తున్న హొటల్ లో సోదాలు, జన సేన కార్యకర్తల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాను. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించిన ఘనత మాది. పులివెందులకి నీళ్ళు ఇచ్చింది టిడిపి. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి మూడున్నర ఏళ్ళు అయ్యింది. సొంత జిల్లా కి చేసింది గుండు సున్నా. సొంత నియోజకవర్గంలో బస్ స్టాండ్ కట్టలేని వాడికి అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. పులివెందులలో ఉన్న బస్ స్టాండ్ ని ఆరు నెలల కిందట తొలగించారు. ప్రజల్ని చెట్ల కింద నిలబెట్టారు. ఏడాది కిందట కమలాపురం, జమ్మల మడుగు వద్ద రెండు వంతెనలు కూలిపోయినా ఇప్పటికీ పూర్తిచెయ్యలేదు. అక్కడ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏడాది కిందట రాజంపేట మండలంలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 40 మంది చనిపోయారు. కోట్లరూపాయల ఆస్తి నష్టం జరిగింది. ఇల్లు కోల్పోయిన మూడు గ్రామాల ప్రజలకు ఇల్లు కట్టిస్తామని జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటికీ పునాదుల దశ దాటలేదు. వైఎస్ వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేశారు. జగన్ రెడ్డి చెల్లెలు సునీతా రెడ్డి ఒంటరిగా పోరాడుతున్నారని లోకేష్ పేర్కొన్నారు. అప్రూవర్ గా మారిన దస్తగిరి ప్రాణభయం ఉందని ఫిర్యాదు చేసాడు. ఎలక్షన్ ముందు డ్రామా చేసిన జగన్ రెడ్డి ఇప్పుడు ఎందుకు బాబాయ్ హత్య గురించి మాట్లాడటం లేదు?

## రాజధానిపై మడమతిప్పిన జగన్‌రెడ్డి

రాజధానిపై మాట మార్చింది... మడమ తిప్పింది జగన్ రెడ్డి. 2014 ఏప్రిల్ 13 న మ్యానిఫెస్టో విడుదల చేస్తూ హైదరాబాద్ ని మించిన నగరం... వాషింగ్టన్ డిసి లాంటి నగరం కడతామని అన్నారు.

(మిగతా వివరాలు 7వ పేజీలో)

# అమరావతి ఉద్యమకారులపై వైసిపి పేటిఎం బ్యాచ్ దాడి!

## వీధిరౌడీలా దూసుకొచ్చిన ఎంపి భరత్ రామ్ ● దగ్గరుండి వైసిపి పేటిఎం బ్యాచ్‌తో రాళ్లు, కుర్చీలు

## రాజమండ్రి వాసుల మద్దతుతో ముందుకు సాగిన రైతులు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - రాజమండ్రి)

గోదావరి ప్రజల నీరాజనాల నడుమ విజయవంతంగా సాగుతున్న రాజధాని రైతుల మహా పాదయాత్రను అడ్డుకోవడానికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి డైరక్షన్‌లో వైసిపి పేటిఎం బ్యాచ్ చివరకు భౌతిక దాడులకు సైతం తెగబడింది. సోమవారం నాడు గోదావరి బ్రిడ్జిపై అమరావతి ఉద్యమకారులకు ప్రజలు అపూర్వ స్వాగతం పలకడంతో తట్టుకోలేని వైసిపి సైకో బ్యాచ్ యాత్రను భగ్నం చేసేందుకు నేరుగా రంగంలోకి దిగింది. రాజమండ్రి ఎంపి భరత్‌రామ్ రాజమండ్రి ఆజద్‌చౌక్ సెంటర్‌లో నేరుగా నల్లజెండాలతో అమరావతి రైతులకు నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. వైసిపి సైకోలు నల్లబెలూన్లు ఎగురవేసి నిరసన తెలిపారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుగానే హైర్ చేసిన వైసిపి పేటిఎం బ్యాచ్ అమరావతి రైతులపై కుర్చీలు, వాటర్ బాటిళ్లు విసురుతూ దాడులకు తెగబడ్డారు.

### పక్కా ప్రణాళిక ప్రకారమే దాడి!

రైతుల పాదయాత్రకు వ్యతికరేకంగా అజద్ చౌక్ సెంటర్ వైసీపీ అత్యవసర బహిరంగ సభ ఏర్పాటు చేయగా, అనాలోచితంగా పోలీసులు అనుమతి ఇచ్చారు. బహిరంగ సభ కోసం వాహనాల రాకపోకలు నిలిపివేశారు. వికేంద్రీకరణ కావాలంటూ రాజమండ్రి టౌన్‌లో ఫ్లెక్సీలు ప్రదర్శించారు. ఎంపి భరత్ స్వీయ పర్యవేక్షణలో పేటిఎం బ్యాచ్ నల్ల జెండాలు, బెలూన్లు వదిలి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఎంపి మార్గాని భరత్ నేతృత్వంలో వైసిపి పేటిఎం బ్యాచ్ దాడులకు తెగబడగా, రైతుల పాదయారత్రకు సంఘీభావంగా స్థానిక ముస్లింలు అండగా నిలుస్తూ నినాదాలు చేశారు. నేరుగా ఎంపి స్థాయి ప్రజాప్రతినిధే రంగంలోకి దిగడంతో ఆజాద్ చౌక్ సెంటర్‌లో భారీగా పోలీసులు మొహరించారు. వైసీపీ పేటిఎం బ్యాచ్ దాడులకు నిరసనగా రైతులు రోడ్డుపై బైఠాయించారు. తమపై దాడి చేస్తున్నా వైసీపీ శ్రేణులను పోలీసులు అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారంటూ మండిపడ్డారు.



### విఫలమైన పేటిఎం బ్యాచ్ స్కెచ్!

భారీ గొడవ సృష్టించి ఎలాగైనా యాత్రను అడ్డుకోవాలని పేటిఎం బ్యాచ్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడగా, రాజధాని రైతులు సంయమనంగా చిరునవ్వుతో ముందుకు సాగారు. టిడిపికి చెందిన సీనియర్ శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి,టిడిపిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, ఆమె భర్త, పార్టీ రాష్ట్రనేత అదిరెడ్డి వాసు, జనసేన సీనియర్ నేత కందుల దుర్గేష్, వామపక్ష నేతలు పాదయాత్ర చేస్తున్న అమరావతి రైతులకు రక్షణ వలయంగా నిలబడి యాత్రను విజయవంతంగా నడి పించారు. ఇదిలావుండగా రాజ మండ్రి అజాద్ చౌక్ ప్రాంతం లో అమరావతి రైతులపై జరిగిన దాడికి సం బంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజమండ్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో జేఏసీ నేత గద్దె తిరుపతి రావు, రైతు జేఏసీ కార్యాచరణ సభ్యులు స్వరాజ్‌రావు, అడ్వకేట్ ముప్పాళ్ళ సుబ్బారావు ఫిర్యాదు చేశారు.

### నేటి పాదయాత్ర సాగేదిలా!

రాజమండ్రిలో బుధవారం సాగే అమరావతి మహా పాదయాత్ర రూట్ మ్యాప్ వివరాలను జెఏసి ప్రకటించింది. బుధవారం ఉదయం 08:30 గంటలకు మోరంపూడి జంక్షన్(రాజమండ్రి) నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. రాజవోలువరకు యాత్ర సాగిన తర్వాత భోజన విరామం తీసుకుంటారు. మండపేట నియోజకవర్గం కేశవరం వరకు 14కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగుతుంది.



# ట్వీట్ పెడితేనే తాడేపల్లి పిల్లికి తడిచిపోతోంది!

ఎన్నికలు అయిన తరువాత 2014 జులై 23న జగన్‌రెడ్డి ఎం అన్నారు? రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలి కనీసం 30వేల ఎకరాలు ఉండాలి అన్నారు. 2014 సెప్టెంబర్ 4న జగన్‌రెడ్డి గారు అసెంబ్లీలో ఎం అన్నారు? అమరావతిలో రాజధాని ని పెట్టడాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం అన్నారు. అంతే కాదు ఆయన మరో మాట కూడా అన్నారు చిన్న రాష్ట్రం అయ్యింది ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం మాకు ఇష్టంలేదు అనిఅన్నారు.జగన్‌రెడ్డి కోరిక మేరకే మేము అమరావతిని రాజధానిగా ప్రకటించాం. 2017 జూలై 9న ప్లినరీలో అమరావతి వేదికగా చెబుతున్నా ఇక్కడే రాజధాని అన్నారు. 2017 జూలై 19న అమరావతి లో ఇళ్ళు కట్టుకున్నా, రైతులు ఆనంద పడేలా రాజధాని నిర్మిస్తా అన్నారు జగన్‌రెడ్డి. 2019 ఎన్నికల్లో గెలిచిన తరువాత జగన్‌రెడ్డి మాటమార్చారు. మడమ తిప్పారు. అమరావతి పై అనేక ఆరోపణలు చేసారు. ఒక్కటి నిరూపించలేకపోయారు. అక్కడ వైసిపి కుప్పి గంతులు చెల్లవు. సీఆర్డీఏ చట్టం ఉంది.

### ఉత్తారాంధ్రను దోచుకోవడానికి జగన్‌రెడ్డి స్కెచ్

ఉత్తరాంధ్రని దోచుకోవడానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి స్కెచ్ వేసారు. విజయసాయిరెడ్డి దసపల్లా భూములు దోచుకుంటే.ఎంపీ ఎంవివి సత్యనారాయణ కూర్మన్నపాలెంలో భూకబ్జా. మంత్రి ధర్మాన సైనికులకు చెందిన 71ఎకరాలు కొట్టేసారు. విశాఖలో ఏమి మిగలలేదు. నిజమైన ఇన్సైడర్ ట్రేడింగ్ జరిగింది విశాఖలో.భూములు, కొండలు, ఘనులు అన్ని వైసిపి నాయకులు మింగేశారు. రూ.40 వేలకోట్లు విలువ చేసే భూమి ఈమూడున్నర ఏళ్లలో కొట్టేసారు. మాది నాడు - నేడు ఒకటే నినాదం. పరిపాలన ఒక చోట ఉండాలి. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. విభజన సమయంలో రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన వివిధ సంస్థలను అన్నిజిల్లాలోనూ ఏర్పాటుచేసాం. రాయలసీమకి ఆటో మొబైల్, సోలార్, ఎలెక్ట్రానిక్స్ కంపెనీలు తీసుకొచ్చాం. విశాఖకి ఐటి కంపెనీలు తీసుకొచ్చాం. టిడిపి హయాంలో ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయడానికి 1600 కోట్లు ఖర్చు చేస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం 500 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను జగన్‌సర్కార్ అసలు పట్టించుకోవడం లేదు.అమరావతి రైతులపై జరిగిన దాడిని యువనేత లోకేష్ తీవ్రంగా ఖండించారు.

## కడప గడపలో..
# యువనేతకు బ్రహ్మరథం

























# ప్రజాస్వామ్య పరిరక్షణకే చంద్రబాబు - పవన్ కలయిక

- రాష్ట్రంలో మరో స్వాతంత్ర్య పోరాటానికి ఇరుపార్టీల సన్నద్ధం
- వైసీపీ రౌడీయిజాన్ని ఎదుర్కోవడానికి ఉమ్మడి ప్రణాళిక
- ఇద్దరినేతల భేటీతో వైసీపీకి వణుకు మొదలైంది
- ప్యాకేజిలకు పేటెంట్ వైసీపీ అధినేత జగన్ రెడ్డిదే
- 2004లో వైఎస్... కేసీఆర్‌కు ఎంత ప్యాకేజి ఇచ్చారు?
- పోలీసులకు దమ్ముంటే భరత్‌పై 307 కేసు పెట్టాలి
- బీపీ మీకే కాదు... 5 కోట్ల జనానికి కూడా వస్తాయి
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజం



అమరావతి, అక్టోబరు 18(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిశారని తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ఈరోజు రాష్ట్రంలో జరుగుతున్నది మరో స్వాతంత్ర్య పోరాటం. వైసీపీ సైకో పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛ కోరుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వ రౌడీయిజం, అరాచకాన్ని ఎదుర్కొనేందుకు ఉమ్మడిప్రణాళికతో ముందుకెళ్లాలని చంద్రబాబు, పవన్ ఈరోజు నిర్ణయించుకున్నారు. వైసీపీ మంత్రులు, నేతలు ప్యాకేజీలంటూ అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారు. అడ్డంగా ప్రజాధనాన్ని దోచుకోవడం, ప్యాకేజీలు ఇవ్వడం వంటి అలవాటు ఉన్నది వైసీపీ వాళ్లకు తప్ప తమకు కాదు. పవన్, చంద్రబాబు కలిశారని వైసీపీ నేతలు ప్యాంట్లు తడుపుకుంటున్నారు. మీ అందరికీ డైపర్లు పంపిస్తాం. ఇకపై వాటిని తొడుక్కొని తిరిగితే మంచిది. ప్యాకేజిలు ఇవ్వడానికి మావద్ద దోపిడీ సొమ్ములేదు. పవన్ కళ్యాణ్‌కు సంఘీభావం తెలియజేయడానికే చంద్రబాబు ఆయనను కలిశారు. ఈ సమాచారం తెలిశాక ఏం చేయాలో పాలుపోని వైసీపీ మంత్రులు, నాయకులు మీడియా ముందుకు వచ్చి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఈవాళ నోరుపారేసుకున్న వైసీపీ సన్నాసులందరినీ కూడా కొన్ని ప్రశ్నలు అడగదలచుకున్నా. ప్యాకేజీ అని మాట్లాడుతున్న మీరు ఒక విషయం అర్థం చేసుకోవాలి. మా వద్ద మీలాగా దోచుకున్న సొమ్ము లేదు. ప్యాకేజీ ఇవ్వడానికి మీ వద్ద వేల కోట్ల పాపపు సొమ్ము ఉంది. ఊరికో ప్యాలెస్ కట్టుకొని అందులో దోచుకున్న సొమ్ము పెట్టుకున్నారు. మీలాగా ప్యాకేజిలు ఇచ్చే డబ్బు ఉంటే ఈ పరిస్థితుల్లో మేము ఎందుకుంటాం?. దోచుకున్న సొమ్ముతో ప్యాకేజీలు ఇచ్చి పుచ్చుకునే అలవాటు ఉన్నది మీకే. 2004లో వైఎస్ కేసీఆర్‌కి ఏం ప్యాకేజీ ఇచ్చి తెచ్చుకున్నారు?. 2004లో ఎంత ప్యాకేజీతో కేసీఆర్ మద్దతు తీసుకున్నారు? మీ నాయకుడు రాజశేఖర్‌రెడ్డి కేసీఆర్‌కు ఏం ప్యాకేజీ ఇచ్చాడో సమాధానం చెప్పగలరా?

## ప్యాకేజీలకు పేటెంట్ జగన్ రెడ్డిదే

ప్యాకేజీలకు పేటెంట్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిదే. గంగవరం పోర్టును ఏ ప్యాకేజీకి ఒప్పుకుని అమ్మారు. ఏ ప్యాకేజీకి ఒప్పందం కుదుర్చుకొని దసపల్లా భూములు కట్టబెడుతున్నారు? గంజాయి మాఫియాతో ఎంత ప్యాకేజీ కుదుర్చుకొని ఉత్తరాంధ్రను గంజాయికి అడ్డాగా మార్చారు? ఏ డ్రగ్ డీలర్‌తో ఎంత ప్యాకేజీ కుదుర్చుకున్నారు? మన్యం ప్రాంతంలో దోచుకుంటున్న వేల కోట్ల బాక్సయిట్‌కు ఎవరితో డీల్ కుదుర్చుకున్నారో సమాధానం చెప్పండి. ఎల్‌జీ పాలిమర్స్ ను పిలిపించుకొని సైకో స్టార్ జగన్ ఎంత ప్యాకేజీ కుదుర్చుకున్నారు. పోస్కో కంపెనీవారితో మీప్యాకేజీ ఎంతో సమాధానం చెప్పండి. వారిని తాడేపల్లి ప్యాలెస్‌కు ఎందుకు అహ్వానించారు?ప్యాకేజీల గురించిమీరు మాట్లాడాతారా? జేపీ వెంచర్స్‌తో ఎంత ప్యాకేజీ కుదుర్చుకున్నారు? లిక్కర్ సిండికేట్‌తో, డిస్టిలరీస్‌తో ఎంత ప్యాకేజీ కుదుర్చుకున్నారు? మీరు కుదుర్చుకున్న ఈ ప్యాకేజీల లిస్టు చదవాల్సి వస్తే కొన్ని వందలున్నాయి. ప్యాకేజీ అన్న పదానికి పేటెంట్ మీదే. మీరు ఇతరులకు ప్యాకేజీలు అంటగడతారా? మీ ప్యాకేజీల బాగోతం రాష్ట్రం అంతా చూస్తోంది. ఎవరతో ప్యాకేజీ కుదుర్చకుని దోచుకుంటున్నారో, తెగనమ్ముతున్నారో రాష్ట్రం చూస్తోంది. పెయిడ్ మీడియాను అడ్డుపెట్టుకుని బురదజల్లితే నమ్మే పరిస్థితి లేదు.

## శాంతిభద్రతల గురించి మీరా మాట్లాడేది?

పేర్ని నాని,జోగి రమేష్, అంబటి రాంబాబు వంటి వారు ఈరోజు శాంతిభద్రతల గురించి మాట్లాడుతున్నారు. పేర్ని నాని రాడ్లు, కర్రలతో దాడి చేస్తారా అంటున్నారు. మా పార్టీ ఆఫీసుపై దాడిచేసినపుడు వైసీపీ వీధికుక్కలు, సైకోగాళ్లు ఏం పట్టుకుని వచ్చారో తెలియదా? గత ఏడాది వైసీపీ మూకలు మారణాయుధాలతో ఆఫీసుపై, సిబ్బందిపై దాడిచేసిన రోజు మీకు శాంతిభద్రతలు గుర్తుకురా లేదా? కడపలో మీ నాయకుడి బతుకే ఫ్యాక్షన్, రౌడీయిజం. మా ఇంటిపైనా, నాపై దాడిచేసి గాయపర్చిన రోజున మీ సైకోగాళ్ల చేతిలో ఏం ఉన్నాయి? రాజమండ్రిలో వీధిరౌడీ భరత్ ఈరోజు రాజధాని రైతులపై చేసింది ఏమిటి? రాళ్లు విసిరి, పెట్రోలు చల్లుతారా?మేంచేతికి గాజులు తొడుక్కుని ఉన్నామా, దమ్ముంటే ఎంపీపై 307సెక్షన్ పెట్టండి. సీఐడీ పోలీసులు మాపై తప్పుడు కేసులు పెట్టడం కాదు.రాజమండ్రి ఎంపీపై307పెట్టండి చూద్దాం. ఇళ్లపైకి వచ్చి కొడతారా... మీరు చేసింది ఏమిటి? రాష్ట్రంలోఎంతమంది తెలుగుదేశంవారి ఇళ్లపైకి వచ్చి తగులబెట్టారు? జోగి రమేష్ మీడియా ముందుకు వచ్చి చంద్రబాబు ఇంటిపైకి వచ్చి దాడి చేసి ఘనతగా చెప్పుకుంటున్నారు. అవసరమైతే మరోసారి వస్తామని అంటున్నారు. నువ్వు మారణాయుధాలతో వచ్చింది వాస్తవం కాదా? గొప్ప ఘనకార్యం చేసినట్లు చెబుతున్నావు. దమ్ముంటే ఈసారి చంద్రబాబు ఇంటి దరిదాపులకు రా చూసుకుందాం.. తాటతీస్తాం.

## కులగజ్జితో పబ్బం గడుపుకుంటున్నది ఎవరు?

ప్రజాసేవలో ఉన్నవారికి కులం ఉంటుందా అని గుడివాడ అమర్నాథ్ నంగనాచి మాటలు మాట్లాడుతున్నారు. ఈరోజు పొద్దునలేచి ఏ మర్రిచెట్టు కింద కూర్చొని జ్ఞానోదయం పొందారు? పొద్దున లేస్తే మీరు మాట్లాడేది ఏమిటి? విజయసాయిరెడ్డి ఏం మాట్లాడాడు? కులగజ్జి, కులపిచ్చితో రోడ్లపై వీరంగం వేసిన మీరు రాజకీయ పార్టీలకు కులాలు ఉండవని మాట్లాడుతున్నారు. మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకునే సైకోలు మీరు. మా ఓర్పు, సహనానికి ఓ హద్దు ఉంటుంది. మా సహనాన్ని పరీక్షించేలా మీరు చేస్తున్న పనులు ఉన్నాయి. పోలీసులు, సీఐడీని అడ్డుపెట్టుకుని మీరు చేస్తున్న అరాచకాలతో సహనం చచ్చిపోవడం వల్లే ప్రస్తుతం రాష్ట్రంలో తిరుగుబాటు మొదలైంది. మాటలు మాట్లాడే ముందు మీ చేతలు ఎలా ఉన్నాయో గుర్తు తెచ్చుకోండి.

## బీపీలు 5 కోట్ల మంది ప్రజలకు కూడా వస్తాయి

సైకో స్టార్ జగన్‌రెడ్డి టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగినపుడు ఏమన్నారు? మా కార్యకర్తలకు బీపీలు వచ్చి దాడిచేశారని అన్నారు. బీపీలు వచ్చేది మీకేనా, మీ పాలనతో విసిగి వేసారిపోయిన ప్రజలకు రావా? పెరిగిన కరెంటు బిల్లు, నిత్యావసర వస్తువుల ధరలు, ఇళ్ల పన్నులు చూసినప్పుడు 5 కోట్ల మంది ప్రజలకు కూడా బీపీ వస్తోంది. అణచివేతకు గురవుతున్న ప్రతిపక్షనేతలకు బీపీ వస్తోంది. మీరు చేసిన పనులు గుర్తు తెచ్చుకుంటే ఈ పరిస్థితికి కారణమెవరో అర్థమవుతుంది. పవన్, చంద్రబాబు కలిసినప్పటి నుంచి ప్యాంట్లు తడుపుకుంటున్నారు.మీ అందరికీ డైపర్‌లు పంపిస్తా. వాటిని వేసుకొని తిరగండి. ఎంత భుజాలు తడుముకున్నా చంద్రబాబు, పవన్ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ కోసమే కలిశారు. శాంతి భద్రతల విఘాతం గురించి మాట్లాడుతున్నారు. మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా? అమరావతి వెళ్తున్న టీడీపీ అధినేత చంద్రబాబుపై దాడి భావప్రకటనా స్వేచ్ఛ అంటారా? ఆ రోజే మీ విధ్వంసకాండ ఆరంభమైంది. మూడున్నరేళ్లుగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు చూశాక రాష్ట్రంలో ఎక్కడైనా శాంతిభద్రతలు ఉన్నాయని చెప్పగలరా? శాంతిభద్రతల గురించి

(మిగతా వివరాలు 10వ పేజీలో)

# మూడు ముక్కలాటతో ప్రాంతీయ చిచ్చు

- మీరే నేరం చేసి ఎదుటి వారిపై నెట్టడం మీ ట్రేడ్ మార్క్
- జగన్‌రెడ్డికి 16 ప్రశ్నలతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు బహిరంగ లేఖ



అమరావతి, అక్టోబరు 18 (చైతన్యరథం): మూడు ముక్కలాటతో సీఎం జగన్‌రెడ్డి ప్రాంతీయ చిచ్చు పెడుతున్నాడని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. భస్మాసురుడు తన నెత్తిన తానే చేయిపెట్టుకున్నట్లు జగన్ తను సృష్టిస్తున్న ప్రాంతీయ చిచ్చులో తనని తనే కాల్చు కుంటున్నాడన్నారు. జగనే నేరం చేసి ఎదుటి వారిపై నెట్టడం అయన ట్రేడ్ మార్క్‌గా పేర్కొన్నారు.సీఎం జగన్ రెడ్డికి మంగళవారం ఆయన ఒక బహిరంగ లేఖ రాశారు. తాము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా అని ఆ లేఖలో 16 ప్రశ్నలను సంధించారు. రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసే అధికారం జగన్‌కు లేదని హైకోర్టు స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ విషయం తెలిసీ మూడు ముక్కలాడటం ప్రాంతీయ చిచ్చు పెట్టడం కాదా అని అడిగారు. పన్నుల మోత, ధరల వాత, సంక్షేమ పథకాల కోత, విద్యుత్ కోత, మీ దోపిడి, మీ నేరాలు, ఘోరాలపై వచ్చే ప్రజా వ్యతిరేకతను డైవర్షన్ చేయడానికే ప్రాంతీయ, కుల చిచ్చు పెట్టడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ లేఖలో అచ్చెన్నాయుడు అడిగిన ప్రశ్నలు యథాతథంగా...

1. 73 ఏళ్ల ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతలా కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు గతంలో ఏప్పుడైనా వచ్చాయా? ఇప్పుడే పెచ్చురిల్లడమంటే ఈ నేరం అధికారంలో ఉన్న వాళ్లది కాదా?
2. మూడు ముక్కలు చేసే అధికారం మీకు లేదని సుప్రీంకోర్టు,హైకోర్టు చెప్పాకకూడా గర్జనలు చేపట్టడం అంటే ప్రాంతీయ చిచ్చు పెట్టడం కాదా?
3. ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యే చెన్నారెడ్డి ద్వారా ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి తెలుగు జాతి మధ్య విద్వేషం సృష్టించింది నిజం కాదా?
4. నేడు మీరు రాయలసీమ లిఫ్ట్ పేరుతో ప్రాంతీయ చిచ్చు పెట్టే పని చేయలేదా? ఈ చిచ్చు వల్ల బచావత్ ట్రిబ్యునల్ ఏపీకి కృష్ణ, గోదావరి జలాలలో కల్పించిన ప్రత్యేక హక్కుల్ని కేంద్రానికి ధారాదత్తం చేసింది నిజం కాదా?
5. మీరే అసెంబ్లీలో 30వేల ఎకరాలున్న ప్రాంతమే రాజధానిగా ఉండాలని అమరావతికి సంపూర్ణ మద్దతు ప్రకటించి నేడు మడమ తిప్పి అమరావతిపై విద్వేషం రెచ్చగొట్టడం ప్రాంతీయ చిచ్చు పెట్టడం కాదా?
6. మూడున్నరేళ్లల్లో పన్నుల మోతలు, ధరల వాతలు విచ్చలవిడి లూటీ,సంక్షేమ పథకాల కోతలపై ఇంటింటికి వెళ్లే మంత్రులను, ఎమ్మెల్యేలను నిలదీస్తుంటే సమాధానం చెప్పలేక డైవర్షన్ కోసం ప్రాంతాలు, మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టడం నిజం కాదా?
7. గొడ్డలి వేటును గుండెపోటుగా మీ అవినీతి సాక్షిలో ప్రసారాలు చేయలేదా? మీ గొడ్డలి పోటును నారా వారిపై నెట్టడం నిజం కాదా?
8. మీరే కోడికత్తి నాటకం ఆడి ఆ నేరాన్ని టీడీపీపై నెట్టడం నిజం కాదా?
9. కోనసీమలో మీ మంత్రి ఇల్లు మీరే తగలబెట్టించుకొని కులచిచ్చుపెట్టే యత్నంచేసింది నిజంకాదా?
10. 39 మంది డీఎస్పీ ప్రమోషన్లలో 35 మంది కమ్మ వారు ఉన్నారని ఆనాడు అబద్ధంచెప్పి నేడు అసెంబ్లీ సాక్షిగా అది అబద్ధమని హోం మంత్రి చెప్పడం నిజం కాదా?
11. అమరావతిని కమ్మరావతి అని పదేపదే కుల చిచ్చుతో రెచ్చగొడుతున్నది నిజం కాదా?
12. 73 ఏళ్ల ఏపీ చరిత్రలో దేవాలయాలపై ఎన్నడూ జరగనన్ని దాడులు చేసింది నిజం కాదా? 226 దేవాలయాలపైన దాడులు వాస్తవం కాదా?
13. పింక్ డైమెండ్ నారా వారి ఇంట్లో ఉందని ఆనాడు అబద్దాలు చెప్పి, నేడు అసలు పింక్ డైమెండే లేదని కోర్టులో కేసు ఉపసంహరించుకున్నది నిజం కాదా?
14. అవినీతి పాపపు సొమ్ముతో సాక్షి మీడియా సామ్రాజ్యాన్ని స్థాపించారు. సాక్షి లైసెన్స్ కూడా రద్దు చేశారు. కోర్టు స్టేలో నడుపుతున్నారు. వందల కోట్ల ప్రజాధనాన్ని ప్రకటనల పేరుతో సాక్షి మీడియాకు తరలిస్తూ నీలిమీడియా సామ్రాజ్యం ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్న మీడియాపై దుష్ప్రచారం చేస్తే మరోసారి నమ్మి మోసపోవడానికి ఆంధ్రులు సిద్ధంగా లేరని తెలుసుకోలేక పోతున్నారా?
15. మూడున్నరేళ్లల్లో ఉత్తరాంధ్ర,రాయలసీమలో తట్ట మట్టి అయినా వేశారా? ఆ ప్రాంతాల్లో భూ కబ్జాలు, గనుల దోపిడీ కాక చేసింది ఏముంది?
16. మీరు నేరాలు చేయడం, వాటిని ఎదుటివారిపై నెట్టడం మీ ట్రేడ్ మార్క్‌గా ఉంది. ప్రాంతాలు, కులాలు, మతాల మధ్య పెడుతున్న చిచ్చులో మీరు కాలిపోక, కూలిపోక తప్పదని నడుస్తున్న చరిత్ర రుజువు చేయడం లేదా? అని కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

## అమరావతి రైతులపై దాడి దుర్మార్గం

- త్యాగాలు చేసిన రైతులకు ఇచ్చే గౌరవం ఇదేనా?
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, అక్టోబరు 18: శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అమరావతి రైతులపై వైసీపీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో దాడికి దిగడం జగన్‌రెడ్డి అరాచక పాలనకు అద్దం పడుతోందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేరస్తుడి పాలనలో ఆంధ్రప్రదేశ్ నాశనమవుతున్న విషయం మరోసారి ఈ సంఘటన ద్వారా బహిర్గతమైందన్నారు. పట్టపగలు పెట్రోల్ సీసాలు, బీరు సీసాలు, కర్ర లతో దాడులు చేస్తున్నా పోలీసులు మౌనంగా ఉంటూ సహకరించడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తంచేశారు. న్యాయస్థానం అనుమతితో చేస్తున్న పాదయాత్రకు కూడా రక్షణ కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉండన్నారు. త్యాగాలు చేసిన రైతులకు జగన్‌రెడ్డి ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు.ఒకవైపు అక్రమకేసులతో వేధింపు చర్యలకు దిగుతూ, మరో వైపు దాడులకు పాల్పడుతున్నా రని పేర్కొన్నారు. రైతులపై దాడికి పాల్పడ్డ వైసీపీఎంపీ మార్గాని భరత్‌తోపాటు వైసీపీ నేతలందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కింజరాపు అచ్చె న్నాయుడు డిమాండ్ చేశారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకే చంద్రబాబు - పవన్ కలయిక

మీరు మాట్లాడటం దెయ్యాలు, వేదాలు వల్లించినట్లుగా ఉంది. ప్రజా స్వామ్య పరిరక్షణ కోసమే ఇరువురి నేతల కలయిక. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని బతికించాలి. ప్రజలకు స్వేచ్ఛ కావాలి. ప్రజాస్వామ్యం బతికితినే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుందన్న ఉద్దేశంతో ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం ఇద్దరు నేతలు కలిశారు. కలిసివచ్చే పార్టీలను కలుపుకుంటామని చెప్పారు. ప్రజాస్వామ్యం బతకాలని టీడీపీ–జనసేన కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితి చూశాక రాజ్యాంగంహక్కులను పొందేలా ప్రజల ఆకాంక్షమేరకు నిర్ణయం తీసుకున్నారు.రౌడీయిజాన్ని, అరాచకాన్ని ఎదుర్కోవడానికి ఉమ్మడి ప్రణాళికతో ముందుకువెళ్లాలన్నదే ఇరు పార్టీల లక్ష్యం. వైసీపీ మంత్రులు, నాయకులందరికీ ఒకటే చెబుతున్నాం. రాష్ట్రంలో జరుగుతున్నది మరో స్వాతంత్ర్య ఉద్యమం. బ్రిటీష్ పాలకుల చెరనుంచి దేశానికి విముక్తి కోసం నాడు జరిగిన ఉద్యమమే ఏపీ నుంచి సైకోస్టార్ చెరనుంచి రక్షించడానికి మరోమారు పునరావృతమవుతోంది. జగన్‌రెడ్డి కబంధహస్తాల నుంచి రాష్ట్రప్రజలను కాపాడటానికి అన్నిరకాలుగా యుద్ధానికి మేంసిద్ధంగా ఉన్నాం.

**బలుపు తగ్గించుకుంటే వైసీపీ నేతలకే మంచిది**

ఇకనైనా వైసీపీ నేతలు ఒళ్లు బలుపు తగ్గించుకుంటే వారికే మంచిది. నిత్యం గుడివాడ గుట్కా నాని, రోజారెడ్డి మాట్లాడే మాటలు మీకు కనపడవా? రౌడీ మూకలు, గూండాలకు భయపడే వారు టీడీపీ, జనసేనలో ఎవరూ లేరు.రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మాత్రమే ఇరుపార్టీల నేతలు ఒక నిర్ణయం తీసుకున్నారు. వారి భేటీలో ఎన్నికల పొత్తుపై చర్చ జరగలేదు. సైకో ప్రభుత్వంపై రెండు పార్టీలు కలిసి పోరాడాలని నిర్ణయించాయి. అవసరమైతే మరిన్ని సమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రజలు స్వేచ్ఛాయుతంగా జీవించే వాతావారణం కలిగించేలా పోరాడాలని నిర్ణయించాయి. వైసీపి నేతలు ఇకనైనా పద్ధతి మార్చుకొని ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించకపోతే తిరుగుబాటును ఎదుర్కోకతప్పదని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరించారు.

# ప్రజాస్వామ్య దేవాలయంపై దాడి జరిగి నేటికి ఏడాది!

- వైసిపి ముష్కరమూకలపై ఇప్పటికీ చర్యలు నిల్
- ఎన్టీఆర్ భవన్‌లో రక్తం చిందిన చీకటిరోజు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)



సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లంటూ స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని స్థాపించి 40 ఏళ్లు పూర్తి కావస్తోంది. పార్టీ 40వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి యావత్ తెలుగుదేశం పార్టీ సిద్ధమవుతున్న తరుణంలో సరిగ్గా ఏడాది క్రితం(19-10-2021)మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైసిపి ముష్కరమూకలు దాడికి తెగబడ్డాయి. గంజాయి, మత్తుపదార్థాలపై అధినేత చంద్రబాబునాయుడు నేతృత్వంలోపోరాటం సాగిస్తున్న వేళ తమ బండారం బయట పడుతోందన్న అక్కసుతో వైసిపి మూకలు పార్టీ కార్యాలయంపై ఆ రోజు దాడులకు తెగబడ్డాయి. అత్యంత క్రమశిక్షణ తో ప్రజాస్వామ్య పద్ధతిలో పోరుసాగిస్తున్న టిడిపి కేడర్ పై ఒక్కసారిగా దాడులకు వైసిపి సైకో మూకలు దాడులకు తెగబడ్డాయి. ఈ సంఘటనలో పలువురు టిడిపి నేతలు, కార్యాలయ సిబ్బంది రక్తం చిందించారు. విజయవాడ,గుంటూరు ప్రాంతాలకు చెందిన కొందరు వైసిపి నేతలను గుర్తించి పోలీసులకు తెలియపర్చినా ఇప్పటివరకు సంబంధిత వ్యక్తులపై చర్యలు లేవు. పైగా పార్టీ కార్యాలయంలో పనిచేసే నేతలపై ఎదురు కేసులు పెట్టారు. ఆ చీకటి రోజుకు ఏడాది పూర్తయిన నేపథ్యంలో యాదృచ్ఛికంగా సైకో ప్రభుత్వంపై ఉమ్మడిగా పోరాడాలని తెలుగుదేశం, జనసేన అధినేతలు నిర్ణయించుకోవడం శుభపరిణామం. అధినేత చంద్రన్న పిలుపునందుకొని ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి యావత్ తెలుగుదేశం పార్టీ కేడర్ సంసిద్ధంగా ఉంది.

# పంట నష్ట పరిహారం అందించి.. రైతుల కన్నీరు తుడవండి

- ప్రభుత్వానికి మాజీ మంత్రి పరిటాల సునీత డిమాండ్
- వర్షానికి దెబ్బతిన్న పంటను పరిశీలించిన మాజీ మంత్రి
- రైతుల్లో ఆత్మ స్థైర్యం నింపే ప్రయత్నం చేసిన సునీత
- ఇంత పంట నష్టం జరిగితే అధికారులు ఎక్కడుకున్నారు
- కనీసం పంట నష్టం అంచనా వేసే ప్రయత్నం కూడా చేయరా





రాప్తాడు,అక్టోబరు 18 (చైతన్యరథం): గత రెండేళ్లుగా భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. గత వారంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటను ఆమె క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించారు. రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం నరసంపల్లి, సోమరవాండ్లపల్లి గ్రామాల్లో సునీత పర్యటించారు. తీవ్ర వర్షాలకు దెబ్బతిన్న వేరుశనగ, టమోటా పంటలను పరిశీలించారు.. రైతుల బాధలు తెలుసుకున్నారు. నరసంపల్లి గ్రామానికి చెందిన హరిజన నరసింహులు తనకున్న 5ఎకరాల పొలంలో 4లక్షలు ఖర్చుపెట్టి, 4 బోర్లను వేయిస్తే 1బోరులో మాత్రం నీరు పడిందని..అందులో 3 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు వేసినట్టు చెప్పారు. విత్తనాలు, వ్యవసాయ, కూలీల ఖర్చులు కలుపుకొని సుమారు 1లక్ష 70 వేలు వరకు పెట్టుబడి పెట్టానని.. అయితే పంట చేతుకందే సమయంలో భారీ వర్షాలకు పంట మొత్తం దెబ్బతిందని కన్నీరు పెట్టుకున్నారు. ఇలా పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలను, నీటిలోనే ఉన్న వేరుశెనగ పంటను తీస్తున్న రైతుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ భారీ వర్షాల వలన అనంతపురం రూరల్ ప్రాంతంలోని కాలనీల ప్రజలు తీవ్రంగా నష్టపోతే.. గ్రామాల్లో రైతులు లక్షలకు లక్షలు విలువ చేసే పంటను కోల్పోయారన్నారు. ఇంత భారీ నష్టం జరిగినా కనీసం అధికారులు వచ్చి పంట నష్టాన్ని అంచనా వేయడం లేదన్నారు. రైతులు వేసిన పంటకు మొత్తం ఈ-క్రాప్ నమోదు చేసి.. నష్టం వచ్చిన సమయంలో పరిహారం ఇస్తామన్న అధికారులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. గ్రామాల్లో ఆర్బీకేలు, సచివాలయ సిబ్బంది ఏం చేస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా వేరుసెనగ, టమోటా, అరటి, ద్రాక్ష , బొప్పాయి వంటి ఇతర పంటలు తీవ్రంగా నష్టపోయారని.. ప్రభుత్వం వారందరికీ పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది కూడా ఇలానే భారీ వర్షాల వలన పంట నష్టపోయారని దానికి కూడా అరకొర పరిహారం ఇచ్చి చేయి దులుపుకున్నారని విమర్శించారు. కనీసం ఈసారైనా రైతులకు సాయం అందించాలని డిమాండ్ చేశారు..




# కేదార్‌నాథ్‌లో హెలికాప్టర్ కూలి ఏడుగురి మృతి



డెహ్రాడూన్, అక్టోబరు 18: ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ దగ్గర మంగళవారం హెలికాప్టర్ కూలి పైలెట్, ఆరుగురు యాత్రికులు మృతి చెందారు. మేఘావృతమైన వాతావరణం కారణంగా కేదార్‌నాథ్ ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫాటా దగ్గర హెలికాప్టర్ కుప్పకూలింది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. హెలికాప్టర్ కూలిన వెంటనే మంటలు చెలరేగి భారీగా పొగ వ్యాపించింది. హెలికాప్టర్ శిథిలాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి.

యాత్రికులను గుప్త్ కాశి నుంచి కేదార్‌నాథ్‌కు తీసుకెళుతుండగా రుద్రప్రయాగ్‌లోని గరుడ్ చట్టి సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని సీఎం ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అభినవ్ కుమార్ తెలిపారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎస్డీఆర్ఎఫ్ సహాయక బృందంతో పాటు జిల్లా అధికార యంత్రాగం కూడా సంఘటనా ప్రదేశానికి వెళ్లినట్లు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని చెప్పారు.

ఈ ఘటనపై పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు చెప్పారు.

హెలికాప్టర్ ప్రమాదంలో యాత్రికులు, పైలట్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు.

ఉత్తరాఖండ్‌లోని హిమాలయాల్లోని జ్యోతిర్లింగ ఆలయాన్ని భక్తుల దర్శనం కోసం వేసవి కాలం నుంచి దీపావళి వరకు తెరి ఉంచుతారు. అయితే, ట్రెక్కింగ్ చేయలేని భక్తుల కోసం హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉంటాయి.

## ఆరు పంటలకు కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం

న్యూఢిల్లీ, అక్టోబరు 18:రైతులు పండించే ఆరు పంటల కనీస మద్దతు ధరను కేంద్రం పెంచింది. ప్రధాని మోడీ నేతృత్వంలో మంగళవారం జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈవిషయాన్ని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్ విలేకరులకు తెలిపారు. కనీసమద్దతు ధర పెంచిన వాటిల్లో గోధుమలు, బార్లీ, అవాలు, కుసుమ పువ్వు, పప్పులు వంటివి ఉన్నాయి. 2022-23 పంట సీజన్, 2023-24 మార్కెటింగ్ సీజన్‌కు ఆరు రబీ పంటల కనీస మద్దతు ధర(ఎం ఎస్‌పీ)ను పెంచినట్లు మంత్రి అనురాగ్ ఠాకూర్ వివరించా. రబీ సీజన్‌లో ప్రధాన పంటలైన గోధుమ, నువ్వులతో పాటు శనగలు,మసూర్,బార్లీ, కుసుమ పంటల ఎంఎస్‌పీ పెంచారు. అత్యధికంగా మసూర్ ధరను క్వింటాల్‌కు రూ.500పెంచినట్లు తెలిపారు. ధరలు పెంచిన తరువాత క్వింటల్ గోధుమ కనీస మద్దతు ధర రూ.2,125కు,బార్లీ రూ.1,735కు, శనగ రూ.5,335కు, పప్పుధాన్యాలు రూ.6,000, ఆవాలు రూ.5,450, కుసుమ పువ్వు రూ.5,650కు పెరిగాయి. ఈపెరిగిన ధరలు 2023-24 సంవత్సరాల కు వర్తించనుంది.

## విద్యాసంస్థలు మానవత్వం మరువ వద్దు

**బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీ**

న్యూఢిల్లీ, అక్టోబరు 18: విద్యాసంస్థలు మానవత్వం మరువ వద్దని బీజేపీ పిలిభిత్ ఎంపీ వరుణ్ గాంధీ హితబోధచేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో ఓప్రైవేటు పాఠశాలలో ఫీజు చెల్లించనం దున ఆరో తరగతి విద్యార్థిని అపూర్వసింగ్ అనే బాలికను పరీక్షలు రాసేందుకు అనుమతించలేదు. దాంతో ఆ బాలిక బోరున విలపించింది. ఆ వీడి యోను వరుణ్ మంగళవారం ట్వీట్ చేశారు. 'ఫీజు కట్టలేక అవమానాలు ఎదుర్కొన్న లక్షలాది మంది చిన్నారుల బాధను ఈ బిడ్డ కన్నీళ్లు తెలియజేస్తున్నాయి' అని పేర్కొన్నారు. 'ఆర్థిక పరిమితులు పిల్లల చదువులకు ఆటంకం కలిగించకుండా చూసుకోవడం ప్రతిజిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నైతిక బాధ్యత'అని గుర్తు చేశారు. చదువు వ్యాపారం కాదని,ప్రైవేటు విద్యా సంస్థలు మానవత్వాన్ని మరువొద్దన్నారు. అపూర్వసింగ్ మత్రమే కాకుండా, మరి కొందరు విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజు కట్టలేకపోయారు. వారిని కూడా పరీక్షలు రాయకుండా గేట్‌వద్దనే ఆప డంతో ఏడుస్తూ కనిపించారు. జనం నుంచి ఒత్తిడి వచ్చిన తర్వాత పాఠశాల యాజమాన్యం దిగి వచ్చింది. పరీక్షలు రాయలేక పోయిన విద్యార్థులకు అవకాశం కల్పిస్తామని చెప్పింది.

# జయలలిత మృతిపై విచారణ జరిపించాలి

### మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి నివేదిక



చెన్నై, అక్టోబరు 18: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణంపై విచారణ జరిపించాలని జస్టిస్ ఏ ఆర్ముగస్వామి కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో చూసించింది. జయలలిత సుదీర్ఘ కాలం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 2016లో మరణించింది. అమె మరణంపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దాంతో ఆమె మరణానికి దారి తీసిన పరిస్థితులపై దర్యాప్తు చేయడానికి మద్రాస్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఏ అర్ముగస్వామి నేతృత్వంలో దర్యాప్తు కమిషన్‌ను 2017లో ఏర్పాటు చేశారు. జస్టిస్ ఆర్ముగస్వామి కమిషన్ తన నివేదికను ఆగస్టులో ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను ప్రభుత్వం మంగళవారం శాసనసభలో ప్రవేశపెట్టింది. జయలలిత మరణించిన సమయంపై స్పష్టతలేదని కమిషన్ నివేదికలో పేర్కొంది. అమె మరణంపై అపోల్ ఆస్పత్రి ఇచ్చిన నివేదిక సరిగా లేదని కమిషన్ తెలిపింది. అపోలో నివేదిక ప్రకారం 2016, డిసెంబరు 5 రాత్రి 11.30 నిమిషాలకు అమె ప్రాణాలు విడిచారు. ఆమె తుది శ్వాస విడిచిన సమయంపై అనుమానాలు వ్యక్తం అయినట్లు తెలుస్తోంది.

జయకు,అమె స్నేహితురాలు శశికళకు మధ్య 2012 నుంచి సంబంధాలు సరిగా లేవని కమిషన్ నివేదికలో పేర్కొంది. శశికళ, డాక్టర్ కేఎస్ శివకుమార్, అప్పటి ఆరోగ్యశాఖ కార్యదర్శి రాధాకృష్ణన్, ఆరోగ్య మంత్రి సి.విజయభాస్కర్ తీరును అరుముగస్వామి కమిషన్ తప్పుపట్టింది. వారందరిపై విచారణ చేపట్టాలని కమిషన్ కోరింది. అపోల్ ఆస్పత్రిలో ఎయిమ్స్ వైద్యుల బృందం జయకు సరైనవైద్యం అందించలేదని తెలిపింది. అమెరికా నుంచి వచ్చిన డాక్టర్ సమీన్ శర్మ జయకు హార్ట్‌సర్జరీ చేయాలని సూచించారు. కానీ ఆ సర్జరీ జరగలేదని నివేదికలో పేర్కొంది. ఏఐఏడీఎంకే ప్రభుత్వంఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ రామమోహన్‌రావు క్రిమినల్‌చర్యలకు పాల్పడినట్లు తెలిపింది. జయలలిత పరిస్థితిపై అపోలో ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి తప్పుడు ప్రకటనలు చేసినట్లు పేర్కొంది.

కాగా, అపోలో ఆస్పత్రి యాజమాన్యం గత ఏడాది సుప్రీంకోర్టును ఆశ్రయించి, జస్టిస్ ఆర్ముగస్వామి పక్షపాతంతో కూడిన వ్యక్తి అని, ఆయనకు మెడికల్ అంశాలను పరిశీలించగలిగే సామర్థ్యం లేదని తెలిపింది. దీనిపై సుప్రీంకోర్టు స్పందిస్తూ,మెడికల్ బోర్డును ఏర్పాటు చేసేవరకు ఈ కమిషన్ కార్యకలాపాలను నిలిపేయాలని ఆదేశించింది. తమిళనాడులో అత్యంత ప్రజాదరణగల నేతల్లో జయలలిత ఒకరు. ఆమె నాలుగు సార్లు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. అయితే ఆమెపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. శశికళ, జయలలిత అనేక దశాబ్దాలపాటు సన్నిహితంగా ఉండేవారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శశికళ నాలుగేళ్ల పాటు జైలుశిక్ష అనుభవించారు. అతర్వాత ఏఐఏడీఎంకే సారథ్య బాధ్యతలను చేపట్టడానికి విఫలయత్నం చేశారు. ఆర్ము గస్వామి కమిషన్ సమక్షంలో సాక్ష్యం చెప్పిన వారిలో ఏఐఏడీఎంకే నేత ఓ పన్నీర్‌సెల్వం, శశికళ, జయలలిత మేనకోడలు దీప, మేనల్లుడు దీపక్, అపోలో ఆస్పత్రి వైద్యులు ఉన్నారు.




### రష్యాకు క్షిపణులు, డ్రోన్ల సరఫరాకు

# ఇరాన్ సుముఖత

టెహ్రాన్: రష్యాకు ఉపరితలం నుండి ఉపరితల క్షిపణులు, మరిన్ని డ్రోన్లను అందజేస్తామని ఇరాన్ తెలిపింది. ఇద్దరు సీనియర్ ఇరాన్ అధికారులు, ఇద్దరు ఇరాన్ దౌత్యవేత్తలు రాయిటర్స్ తో మాట్లాడుతూ ఈ చర్య యునైటెడ్ స్టేట్స్, ఇతర పాశ్చాత్య శక్తులకు కోపం తెప్పించే అవకాశం ఉందని అన్నారు. ఇరాన్ మొదటి వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ మోఖ్బర్, ఇరాన్ శక్తివంతమైన రివల్యూషనరీ గార్డ్స్ నుండి ఇద్దరు సీనియర్ అధికారులు, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ నుండి ఒక అధికారి ఆయుధాల పంపిణీ గురించి రష్యాతో చర్చల కోసం మాస్కోను సందర్శించినప్పుడు అక్టోబర్ 6న ఒక ఒప్పందం కుదిరింది. రష్యన్లు మరిన్ని డ్రోన్లు, మెరుగైన ఖచ్చితత్వంతో కూడిన ఇరానియన్ బాలిస్టిక్ క్షిపణులను అడిగారని ఇరాన్ దౌత్యవేత్తలలో ఒకరు చెప్పారు. ఒక పాశ్చాత్య అధికారి ఈ విషయాన్ని ధృవీకరించారు. జోల్ఫాఘర్‌తో సహా ఉపరితలం నుండి ఉపరితలంపై స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను అందించడానికి ఇరాన్, రష్యా మధ్య ఒప్పందం ఉందని చెప్పారు. ఇరాన్ సరఫరా చేయడానికి అంగీకరించిన డ్రోన్‌లలో ఒకటి షాహెద్-136, డెల్టా-రెక్కల ఆయుధం "కామికేజ్" ఎయిర్-టు-సర్ఫేస్ అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్‌గా ఉపయోగించబడుతుంది. ఇది ఒక చిన్న వార్‌హెడ్‌ను కలిగి ప్రభావవంతంగా పేలుతుంది.

ఫతే-110, జోల్ఫాఘర్ 300 కి.మీ మరియు 700 కి.మీ (186 మరియు 435 మైళ్లు) మధ్య లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం గల ఉపరితల బాలిస్టిక్ క్షిపణులు. ఇటువంటి బదిలీలు 2015 యుఎన్ భద్రతా మండలి తీర్మానాన్ని ఉల్లంఘిస్తున్నాయని పశ్చిమదేశాల అధికారుల వాదనలను ఇరాన్ తోసిపుచ్చింది. వాటిని ఎక్కడ ఉపయోగిస్తున్నారనేది విక్రేత సమస్య కాదు. ఉక్రెయిన్ సంక్షోభంలో పశ్చిమ దేశాల మాదిరిగా మేము ఎవరి పక్షమూ వహించం. దౌత్య మార్గాల ద్వారా సంక్షోభానికి ముగింపు పలకాలని మేము కోరుకుంటున్నామని దౌత్యవేత్త చెప్పారు. ఉక్రెయిన్ ఇటీవలి వారాల్లో ఇరాన్ తయారు చేసిన షాహెద్-136 డ్రోన్‌లను ఉపయోగించి రష్యాపై దాడులు చేసింది. ఉక్రెయిన్‌లో ఉపయో గం కోసం ఇరాన్ డ్రోన్లు, ఇతర ఆయుధాలను రష్యాకు ఇప్పటికే సరఫరా చేస్తుందన్న వార్తలను ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ మంగళవారం తోసిపుచ్చారు.

# పేదరికాన్ని తగ్గించడంలో భారత్ భళా!

- 15 ఏళ్లలో 41.5కోట్ల మందికి విముక్తి
- కింది కులాలు, గ్రామాల్లో తగ్గిన పేదరికం
- బిహార్, యూపీ, ఝార?ండ్‌లో వేగంగా
- ఇది చరిత్రాత్మక మార్పు.. ప్రభుత్వ విధానాలే కారణం
- దేశంలో ఇంకా 23 కోట్ల మంది పేదలు
- యూఎన్ - ఆక్స్‌ఫర్డ్ నివేదికలో వెల్లడి

ఐక్యరాజ్యసమితి: పేదరిక నిర్మూలనలో భారత్ కృషిని ఐక్యరాజ్యసమితి (యూఎన్) ప్రశంసించింది. 15 ఏళ్లలో (2005-2020) దేశంలో 41.5 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడించింది. ముఖ్యంగా అట్టడుగు వర్గాలు, గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం తగ్గిందని పేర్కొంది. దీన్ని దేశ ప్రగతిలో చరిత్రాత్మక మార్పుగా యూఎన్ అభివర్ణించింది. 2030 నాటికి పేదల శాతాన్ని సగానికి సగం తగ్గించాలన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని చేరుకోవడం భారత్‌కు సాధ్యమేనని పేర్కొంది. ముఖ్యంగా చదువు, పోషకాహారం,శానిటేషన్, ఉపాధి, హౌజింగ్, విద్యుత్, ఇంధన రంగాలకు ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వడం భారత్‌లో పేదరికం తగ్గడానికి ప్రధాన కారణాలని వివరించింది. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యూఎన్‌డీపీ), ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సంయుక్తంగా రూపొందించిన మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. రాష్ట్రాల విషయానికొస్తే... జాతీయస్థాయి కంటే బీహార్, ఉత్తర ప్రదేశ్,ఝార?ండ్ రాష్ట్రాల్లో పేదరికం వేగంగా తగ్గింది. మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే గోవా, జమ్మూ కశ్మీర్,రాజస్థాన్,ఛత్తీసగఢ్‌లు మంచి ఫలితాలు సాధించాయి. పేదరికం నిర్మూలన విషయంలో భారత్ ముందున్న సవాళ్లను కూడా నివేదిక ప్రస్తావించింది.

# పవర్ స్టేషన్ల రష్యా దళాల దాడులు

### వారంలో మూడోవంతు ధ్వంసం



కీవ్ : గత వారంలో రష్యా ఉక్రెయిన్ పవర్ స్టేషన్లపై చేసిన క్షిపణి దాడుల్లో మూడింట ఒక వంతు స్టేషన్లను ధ్వంసం చేసింది. కైవ్, పశ్చిమ దేశాల పౌరులను భయపెట్టేందుకే మాస్కో క్షిపణుల వర్షం కురిపించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోడిమర్ జెలెన్స్కీ మంగళవారం చెప్పారు. క్షిపణులు రాజధాని కైవ్‌లోని పవర్ స్టేషన్‌లను తాకాయి, అక్కడ వారు ముగ్గురు వ్యక్తులు మరణించారు. తూర్పున ఖార్కివ్‌లో, దక్షిణాన డ్నిప్రో, క్రివీ రిహ్, పశ్చిమాన జైటోమిర్‌లో బ్లాక్‌అవుట్‌లు సంభవించి నీటి సరఫరా నిలిచిపోయింది. దక్షిణాదిలోని మైకోలైవ్‌లో ధ్వంసమైన ఫ్లాట్‌లో ఒక వ్యక్తి చనిపోయాడు. వంతెనపై పేలుడుకు ప్రతీకారంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గత వారం ప్రారంభం నుంచి క్షిపణి, డ్రోన్‌లతో ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నట్లు రష్యా బహిరంగంగానే అంగీకరించింది.

పౌర, మౌలిక సదుపాయాలపై ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం యుద్ధ నేరమని కైవ్, పశ్చిమ దేశాలు చెబుతున్నాయి. శీతాకాలం వచ్చేసరికి ఉక్రేనియన్‌లకు ఎటువంటి వేడి, శక్తి లేకుండా చేయడమే లక్ష్యంగా ఈ దాడులని ఉక్రెయిన్ ఆరోపించింది. ఓటమి దగ్గరగా ఉన్న సమయంలో యుద్ధాన్ని తీవ్రతరం చేయడమే పుతిన్ తాజా వ్యూహమని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఇప్పుడు పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంది. దేశం మొత్తం విద్యుత్, నీరు, ఇతర మౌలిక సదుపాయాల అంతరాయాలకు ప్రజలు సిద్ధం కావాలని ఉక్రేనియన్ అధ్యక్షుడి కార్యాలయ డిప్యూటీ హెడ్ కైరిలో టిమోషెంకో ఉక్రేనియన్ టెలివిజన్‌తో అన్నారు.

మైకోలైవ్‌లో రాయిటర్స్ మంగళవారం తెల్లవారుజామున మూడు పేలుళ్లను వినిపించింది. క్షిపణి డౌన్‌టౌన్ ప్రాంతంలోని భవనం యొక్క భాగాన్ని పూర్తిగా ధ్వంసం చేసింది. అగ్నిమాపక సిబ్బంది శిథిలాల నుంచి ఓ వ్యక్తి మృతదేహాన్ని బయటకు తీస్తున్నారు.

రష్యన్లు బహుశా దీని నుండి ఆనందం పొందుతారేమోనని సమీపంలోని పూల దుకాణం యజమాని ఒలెక్సాండర్ అన్నారు. ఉక్రెయిన్ పౌరులను భయభ్రాంతులకు గురిచేసి చంపేందుకు రష్యా ప్రయత్నిస్తోందని జెలెన్స్కీ అన్నారు. అక్టోబర్ 10 నుండి ఉక్రెయిన్‌లోని 30శాతం పవర్ స్టేషన్లు ధ్వంసమై దేశ వ్యాప్తంగా భారీ బ్లాక్‌అవుట్లకు కారణమయ్యాయని అతను ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఉగ్రవాద రాజ్యానికి అధిపతిగా ఉన్న పుతిన్‌తో చర్చలు జరపడానికి నిరాకరిస్తున్నట్లు జెలెన్స్కీ పునరు ద్ఘాటించారు. నాలుగు ఉక్రేనియన్ ప్రావిన్సులను విలీనం చేస్తున్నట్లు రష్యా నాయకుడు ప్రకటించిన తర్వాతగత నెలలో పుతిన్‌తో చర్చలను జెలెన్స్కీ తోసిపుచ్చారు. పుతిన్ వందల వేల మంది రిజర్వ్ దళాలను కూడా తరలించారు. రష్యా దళాలు యుద్ధభూమిలో కోలుకోలేని నష్టాలు ఎదుర్కొన్న తర్వాత, సెప్టెంబర్ మధ్య నుండి అణ్వాయుధాలను సైతం ప్రయోగించా లని అధ్యక్షుడు పుతిన్ వత్తిడి తెచ్చారని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది.

# వరద బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

● నీటమునిగిన కాలనీల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే



తంబళ్లపల్లె (చైతన్యరథం) అక్టోబర్ 18: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు నీట మునగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు నీటిలో మునిగిన హరిజనవాడలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ పర్యటించారు. మునిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. దాదాపు 200 కుటుంబాలు వరద నీటిలో నానిపోతున్నా ప్రభుత్వం ఇంత వరకు రక్షణ చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. బాధితుల పరిస్థితి చూసి చలించిన ఆయన తక్షణ సాయం కింద ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వరద బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసిన ఆయన... ప్రజలు తాము పూర్తిగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డెంగ్యూ మరణాలపై ఏం సమాధానం చెబుతారు?

● ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



అద్దంకి (చైతన్యరథం) అక్టోబర్ 18: దేశంలోనే అత్యుత్తమ వైద్య విధానమంటూ గొప్పలు చెప్పుకునే వైకాపా ప్రభుత్వం,రాష్ట్రంలో ప్రబలుతున్న డెంగ్యూ జ్వరాలపై ఏం సమాధానం చెబుతుందో చెప్పాలని నియోజకవర్గ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు. సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి అండ్ గ్యాంగ్ దోచేస్తున్నారని మండిపడ్డారు. పథకాల పేరిట 10 శాతం ఇస్తూ ప్రజల నుంచి 90 శాతం లాగేస్తున్నారని తెలిపారు. మంగళవారం అద్దంకి టౌన్‌లోని 7వ వార్డు మొండితోకపాలెం వాసి మొండితోక సురేష్ భార్య సంధ్య డెంగ్యూ జ్వరంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. ఈసందర్భంగా స్థానిక మహిళలు పలువురు పారిశుధ్య పనులు నామమాత్రంగానే జరుగుతున్నాయని, యస్.సి కాలనీలో సైతం విద్యుత్ ఛార్జీలు విపరీతంగా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పట్టణంలోని వార్డులలో మురుగు కాల్వలలో మరియు గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో దోమలు విచ్చలవిడిగా వ్యాప్తి చెంది ప్రజలు డెంగ్యూ జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. వందలాది వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చామంటూ ప్రచార ఆర్భాటాలకు పోతున్న ప్రభుత్వం ప్రబలిపోతున్న డెంగ్యూ జ్వరాలను నియంత్రించడంలో పూర్తి వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు డెంగ్యూ,చికెన్‌గున్యా, టైఫాయిడ్, బ్లాక్ ఫంగస్ వంటి రోగాలు బారినపడి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విషజ్వరాలకు సంభందించిన మందులు సరిపడా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అధికారులు చార్జీల పేరిట బడుగు వర్గాలపై భారం మోపడం జరుగుతుందని, దళితుల సంక్షేమాన్ని జగన్‌రెడ్డి విస్మరించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుషారుగా సాగిన జ్యోతుల నవీన్ పాదయాత్ర

● సంఘీభావం తెలిపిన పలువురు టీడీపీ నేతలు



కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 18: నియోజకవర్గ సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు భరోసా కల్పిస్తూ టీడీపీ యువనాయుడు జ్యోతుల నవీన్ చేపట్టిన పాదయాత్ర నాలుగో రోజు హుషారుగా సాగింది. మంగళవారం ఎన్.టి రాజాపురం టిడిపి నాయకులు కంటిపూడి సత్యనారాయణ ఇంటి వద్ద బయలుదేరి మల్లేపల్లి, సుబ్బయ్యపేటలో సాగింది. పాదయాత్రకు మాజీ ఉపముఖ్యమంత్రి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణ, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనుబాబు సంఘీభావం తెలిపారు. మంగళవారం జ్యోతుల నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని నేతలు కేకట్ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నాలుగో రోజు పాదయాత్ర సాగిందని అనంతరం మా అభిమాన నాయకుడు మా తండ్రి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతిచ్చి తిరుగులేని మెజార్టీతో జ్యోతుల నెహ్రూని గెలిపించడానికి నియోజకవర్గం ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్ వి ఎస్ అప్పలరాజు, కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుకోర్పు సాయి తేజ, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, నియోజవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అమరావతి రైతులపై దాడి దుర్మార్గం

● ఖండించిన టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహన్‌కృష్ణ



గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 18: అమరావతి రైతులపై వైసీపీ నేతల దాడిని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఖండించారు. ఈ మేరకు ఆయన గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... త్యాగాలు చేసిన రైతులకు ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అమరావతి రైతులపై వైసీపీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో దాడికి దిగడం జగన్‌రెడ్డి యొక్క అరాచక పాలనకు అద్దం పడుతుందన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా తాము అభివర్ణిస్తున్నామని, నేరస్తుడి పాలనలో ఆంధ్రప్రదేశ్ నాశనమవుతున్న విషయం మరోసారి ఈ సంఘటన ద్వారా బహిర్గతమైందన్నారు. పట్టపగలు పెట్రోల్ సీసాలు, బీరు సీసాలు, కర్రలతో దాడులు చేస్తున్నా పోలీసులు మౌనంగా ఉంటూ సహకరించడం దుర్మార్గమన్నారు. న్యాయస్థానం అనుమతితో చేస్తున్న పాదయాత్రకు కూడా రక్షణ కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉండటం బాధాకరమన్నారు. ఒకవైపు అక్రమ కేసులతో వేధింపు చర్యలకు దిగుతూ, మరోవైపు దాడులకు పాల్పడుతున్నారని, అధికారులు సైతం వైసీపీకి వత్తాసు పాడటం సరికాదన్నారు. రైతులపై దాడికి పాల్పడ్డ వైసీపీ ఎంపీ మార్గాని భరత్‌తో పాటు వైసీపీ నేతలందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మోహన్‌కృష్ణ డిమాండ్ చేశారు.

# వైసీపీ అరాచకపాలనకు చరమగీతం పాడాలి



పామర్రు (చైతన్యరథం) అక్టోబర్ 18: రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం అసన్నమైందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పామర్రు మండలం ఉరుటూరు పరిధిలోని నల్లగుంట గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, ఈడే నాని, గంటయ్య, గణేష్, ఫణి, శేఖర్, దాలిపర్తి ప్రసాద్, రామాంజనేయులు, తెలుగుయువత నాయకులు సందీప్, శ్రీనివాస్, గ్రామ పార్టీ నాయకులు మండవ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నిండా మునిగినా పట్టించుకోరా? : కొమ్మాలపాటి



● దెబ్బతిన్న పంటలను పరిశీలన

**పల్నాడు జిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 18:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు అధికంగా దెబ్బతిన్నాయని, రైతులు అన్ని విధాలుగా నష్టపోయారని అచ్చంపేట మండలంలో పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అచ్చంపేట మండలం కోనూరు, ఓర్వకల్లు, రుద్రవరం, కోగంటివారిపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. అధిక వర్షాల దాటికి దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడిన ఆయన... దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించారు. పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఎకరాకు కనీసం రూ.30వేల పాటు ఆర్థిక సాయం చేయాలన్నారు. రైతు భరోసా పేరుతో జగన్‌రెడ్డి రైతుల్ని దగా చేస్తున్నారని, కేంద్రం ఇచ్చే పీఎంకిసాన్ యోజనా పథకాన్ని తమ పథకంగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తాను అధికారంలోకి వస్తే రైతులకు ధరల స్థిరీకరణ ఏర్పాటు చేస్తానన్న జగన్‌రెడ్డి... నేడు రైతులను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధిక వర్షాలకు దెబ్బన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలి

● వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ డిమాండ్




**వాషింగ్టన్ డీసీ :** అమెరికాలోని వాషింగ్టన్ డీసీ రాష్ట్రంలో ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు భాను మగులురి అధ్యక్షతన అమరావతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్, ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు కోమటి జయరామ్, మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వీ.బీ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉంటుందన్న ఉద్దేశంతో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఎంపిక చేశారన్నారు. నాడు ప్రతిపక్ష నాయకుడుగా జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి మద్దతు తెలిపారని, అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి ప్రజలు తమ విలువైన భూముల్ని భవిష్యత్తు తరాలు కోసం త్యాగం చేశారని, కానీ నేడు రాజధానికి భూములిచ్చిన రైతులు రోడ్లపై తిరుగుతున్నారని అన్నారు. అధికార వికేంద్రీకరణ చేస్తానంటూ జగన్‌రెడ్డి మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని, దోపిడే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. జగన్ వైఖరి వలన రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని, అమరావతి విషయంలో వైసీపీ ఎన్నీ కుట్రలు పన్నినా ఒక్క అంగుళం కూడా కదపలేరన్నారు. రాజధాని కోసం అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రకు అడ్డంకులు సృష్టించడం దారుణమన్నారు. ప్రాంతాల మధ్య వివాదాలు వస్తే వాటిని ప్రభుత్వాలు పరిష్కరిస్తాయి కానీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వమే ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య వివాదాలు సృష్టిస్తుందన్నారు. అనంతరం మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధానిగా అమరావతిని ఉంచాలన్నారు. కోమటి జయరాం మాట్లాడుతూ..., అమరావతికి అనుకూలంగా కోర్టులు ఇచ్చిన తీర్పులను కూడా జగన్ ఖాతరు చేయడం లేదని, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని అమరావతిని రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో వర్జీనియా తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు మన్నే సత్యనారాయణ, తానా నాయకులు ప్రొఫెసర్ నరేన్ కొడాలి, టీడీపీ నాయకులు బి.వి రమణ, బెంగుళూరు తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు డీ.వీ శేఖర్, శ్రీనాథ్‌రావుల, రామ్ చౌదరి, మండలపు రవి, ఫణి, ప్రసాద్, పాలడుగు సుధా తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించాలి



**పెనుకొండ(చైతన్యరథం) అక్టోబర్ 18 :** రాబోయే 2023లో జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెనుకొండ నియోజకవర్గం, రొద్దం మండల కేంద్రం నందు జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ లెక్చరర్‌తో సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బికె.పార్థసారథి కోరారు. పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి : గుండుమల తిప్పేస్వామి




**విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 18:** వాల్మీకుల సత్యాగ్రహ దీక్షలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. మంగళవారం విజయవాడలో ధర్నా చౌక్‌లో గత 20రోజులు నుండి వాల్మీకుల సత్యాగ్రహ దీక్షలో భాగంగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని దీక్ష చేస్తున్న వాల్మీకి కులస్తులకు మద్దతుగా ఈశ్వరయ్య చేపట్టిన దీక్షకు తిప్పేస్వామి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్‌రావు, మడకశిర నియోజకవర్గ వాల్మీకి సోదరులు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బివి బేవినహల్లి ఆనంద్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, కౌన్సిలర్ ఉమాశంకర్, మాజీ కౌన్సిలర్ జేవెస్ నాగరాజు, హిందూపురం మాజీ ఎంపీపీ అంజినప్ప నియోజకవర్గ కో ఆర్డినేటర్ రామకృష్ణ తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు.

# గౌస్ కుటుంబానికి రూ.50 వేల పరిహారం





**కోవూరు (చైతన్యరథం) అక్టోబర్ 18:** టీడీపీ నాయకుడు షేక్ గౌస్ కుటుంబానికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆర్థిక సాయం చేశారు. మంగళవారం జరిగిన ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్న పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హంతకుకు సరైన శిక్ష వేసి గౌస్ కుటుంబానికి న్యాయం చేయాలని స్థానిక సీఐకు సూచించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా గౌస్ కుటుంబాన్ని ఆదుకుంటామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత సామాజిక వర్గాన్ని ప్రభుత్వం టార్గెట్ చేసింది

● జగన్‌రెడ్డి పాలనపై అబ్దుల్ అజీజ్ మండిపాటు



నెల్లూరు (చైతన్యరథం) అక్టోబర్ 18: వైసీపీ నేతల చేతిలో దాడికి గురైన రాష్ట్ర టీడీపీ ఎస్సీసెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణను మంగళవారం నెల్లూరు నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, తదితర టీడీపీ నేతలతో కలిసి పరామర్శించారు. సంఘటన గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ.... టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణపై 30 మంది దాడి చేశారని, అందులో ఐదు మంది వైసీపీ కార్పొరేటర్లు ఉన్నారని తెలిపారు. మతం కృష్ణ తమ పిల్లల్ని పాఠశాలలో వదలడానికి వెళుతున్న సమయంలో అతనిపై దాడి చేసే విచక్షణారహితంగా కొట్టి మోకాళ్లపై కూర్చోబెట్టి వైసీపీలో చేరకపోతే చంపేస్తామని గొంతుపై కత్తి పెట్టడం దారుణమన్నారు. తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకుడు అభ్యంతరకరమైన భాషతో వైసిపి నాయకులపై వ్యక్తిగత దూషణలతో పోస్టింగ్ పెట్టారని అలాంటి భాషను తెలుగుదేశం పార్టీ సమర్థించదని తెలిపారు. అసభ్యకరమైన భాష మాట్లాడే పరంపర వైసీపీ నాయకుల వద్ద నుంచే ప్రారంభమైందని, అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడిన వారిని మాత్రమే వైసీపీలో నాయకులుగా గుర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని న్యాయపరంగా తమ నాయకుల్ని కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసని వారిని కాపాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర బాబు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, గంగాధర్, నన్నే సాహెబ్, అస్లామ్, రేవతి, ఆషిక్, రమేష్ చౌదరి, చెంచయ్య, శ్రీనాథ్, రమేష్ నాయుడు, సాజిద్, సత్తార్, బాలకృష్ణ, రవీంద్ర, శివ కుమార్, సుబ్రహ్మణ్యం, కరిముల్లా, రమేష్, సంతోష్, మని, తదితరులు ఉన్నారు.

## ఫలించిన కొల్లు రవీంద్ర పోరాటం... కదలిన ప్రభుత్వ యంత్రాంగం



మచిలీపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 18: అకాల వర్షాల కారణంగా ఇటీవల నియోజకవర్గంలోని గోపువానిపాలెం, కొత్తపూడి, మంగినపూడి గ్రామాలలో వేల ఎకరాల్లో పంట దెబ్బతింది. దాంతో పాటు డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగునీరు బయటకు పోకుండా పొలాల్లోకి చేరి పంట దెబ్బతింటుందని, దీనిపై ఇటీవల మాజీమంత్రి కొల్లు రవీంద్ర స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు దృష్టి సారించి మంగళవారం సంబంధిత గ్రామాల్లో పర్యటించారు. మురుగు కాలువల పరిస్థితిపై ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. కొద్దిరోజుల్లోనే అన్ని పనులు చేపట్టి శాశ్వత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అధికారులు గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది. దీంతో కొల్లు రవీంద్ర పోరాటాని ప్రభుత్వాధికారులు స్పందించడం సంతోషంగా ఉందన్నారు.

## వైసీపీ ప్రభుత్వానిదంతా ఆరంభశూరత్వమే



నగిరి (చైతన్యరథం) అక్టోబర్ 18: మూడున్నరేళ్లలో వైకాపా ప్రభుత్వం ఒక్క ఇల్లు అయినా కట్టిందా? అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ నిలదీశారు. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో లక్షల సంఖ్యలో టిడ్కో ఇళ్ళు నిర్మితమయ్యాయని, వైసీపీదంతా ఆరంభశూరత్వమేనని ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదన్నారు. మంగళవారం నాడు నింద్ర మండలం శ్రీరామాపురం మరియు కావనూరు గ్రామపంచాయతీలలో నిర్వహించిన మీకోసం.. మీ తెలుగుదేశం.. కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## రైతుల పాదయాత్రపై దాడి హేయం

● గద్దె అనురాధ ఆగ్రహం



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 18: అమరావతి రైతుల పాదయాత్రపై వైసీపీ వర్గాల దాడి హేయమని ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ పేర్కొన్నారు. మంగళవారం నాడు రాజమండ్రి నగరంలో పాదయాత్రగా వెళుతున్న అమరావతి రైతులపై కుర్చీలు, కర్రలు, వాటర్ బాటిళ్లతో దాడి చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. దాడిలో వైకాపా ఎంపీ మార్గాని భరత్ పాల్గొని రెచ్చగొట్టడం దారుణమని అభిప్రాయపడ్డారు. విజయవాడ తూర్పు శాసనసభ్యుని కార్యాలయంలో శాసనసభ్యుని సొంత నిధులతో గద్దె అనురాధ మూడు డివిజన్లకు చెందిన 10 మంది పేద మహిళలకు కుట్టు మిషన్లు, ఒక రజక కుటుంబానికి ఇస్త్రీ పెట్టె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షనాయకుడిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అమరావతిని ఏకైక రాజధానిగా అంగీకరించి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి, మడమ తిప్పి... రైతుల జీవితాలను రోడ్డుపాలు చేశారన్నారు. తమ జీవనోపాధిని కోల్పోయి, తమ జీవితాలను, తమపిల్లల జీవితాలు అంధకారం చేసుకొని దిక్కుతోచని స్థితిలో దేవుళ్లకు విన్నవించు కొనేందుకు వెళ్లేవారిపై అధికార పక్షంవారు దాడులకు పాల్పడడం అరాచక చర్య అని గద్దె అనూరాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కమిషన్ల ద్వారా పేదవారికి పలు ఉపాధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని నిలిపివేసి జగన్మోహన్‌రెడ్డి అందరినీ తనపైనే ఆధారపడేటట్లు చేస్తున్నారని, బానిసలుగా మారుస్తున్నారని గద్దె అనురాధ విమర్శించారు. పేదవారు ఇతరులపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడి స్వయం ఉపాధితో కుటుంబాన్నిపైకి తీసుకువచ్చేందుకు తన వంతు సహకారంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ కుట్టు మిషన్లను, ఇస్త్రీ పెట్టెలను, తోపుడు బండ్లను, టిఫిన్ బళ్లను అందజేస్తున్నారని తెలిపారు. అందరికీ కూడు, గుడ్డ, నీడ ఉండాలన్న అన్న ఎన్టీ రామారావు ఆశయాన్ని ముందుకు తీసుకెళుతున్న నారా చంద్రబాబునాయుడు అడుగుజాడల్లో శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ నడుస్తూ తన నియోజకవర్గంలో అనేక సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమములో పలిశెట్టి అన్నారావు, పేరేపి ఈశ్వర్, ఎల్. బాబు, రాయి రంగమ్మ, చిట్ట నిర్మల, మల్లెల కుమారి, షేక్ అమీనా, షేక్ సునాబి, కొండేటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

అమరావతి రైతుల పాదయాత్రకు రక్షణ కల్పించండి



విజయవాడ, (చైతన్యరథం) అక్టోబర్ 18:: అమరావతి రైతుల పాదయాత్రకు వస్తున్న విశేష స్పందన చూసి మంత్రులు అంబటి రాంబాబు ఆంబోతు రంకెలు వేస్తుంటే, బొత్స సత్యనారాయణ తన అబద్ధపు మాటలతో బోర్ల పడుతున్నాడని, ధర్మాన అధర్మం అబద్ధపు మాటలు మాట్లాడుతు న్నాడని, పేర్ని నాని పిల్లి మొగ్గలు ఎస్తున్నడని, కొడాలి నాని కోతి చేష్టలు చేస్తున్నాడని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నరేగా ఫిర్యాదుల విభాగం కమిటీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. విజయవాడ ఆటోనగర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అమరావతి రైతుల పాదయాత్ర పై మంత్రులు మతి భ్రమించి మాట్లాడుతుంటే, ఈ రోజు రాజమండ్రిలో పార్లమెంట్ సభ్యులు భరత్ దగ్గరుండి వైసిపి కార్యకర్తలు గుండాలతో అమరావతి రైతులపై వాటర్ బాటిల్స్ రాళ్లతో దాడి చేయించి గుండాల ప్రవర్తించాడని మండిపడ్డారు. అమరావతి రైతులు హైకోర్టు అనుమతి తీసుకుని పాదయాత్ర చేస్తుంటే, వైసిపి మంత్రులు పార్లమెంట్ సభ్యులు తమ కార్యకర్తలని రౌడీలను వేసుకొని దాడులు చేస్తుంటే శాంతిభద్రతలు పర్యవేక్షించవలసిన రాష్ట్ర డిజిపి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

# పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకి ప్రభుత్వం న్యాయం చేయాలి

● తంగిరాల సౌమ్య డిమాండ్



నందిగామ (చైతన్యరథం) అక్టోబర్ 18: అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వమే వెంటనే నష్టపరిహారం ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు చందర్లపాడు మండలం కోనయపాలెం గ్రామంలో మంగళవారం ఆమె పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అకాల వర్షాలకు పాడైపోయిన పత్తి పొలాలను రైతులు, గ్రామ సర్పంచ్, గ్రామస్థులు మరియు తెదేపా నేతలతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా అకాలవర్షాలు, అధిక వర్షాల వలన రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. అందరూ కూడా చిన్న, సన్నకారు రైతులు ఒక్కో ఎకరానికి 50,000లకు పైగా పెట్టుబడి పెట్టారని, సరిగ్గా పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాల వలన పంట పూర్తి దెబ్బతిందన్నారు. పత్తి మిర్చి, పసుపు, వరి రైతులు ఎక్కువ నష్టపోయారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు వెంటనే తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే గత సంవత్సరంలో పంట నష్టపోయిన రైతులకు ఇంకా నష్ట పరిహారాన్ని అందించలేదని, వెంటనే వారికి కూడా పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడ ముంపు సమస్య నివారణ చర్యలు చేపట్టాలి




కాకినాడ (చైతన్యరథం) అక్టోబర్ 18: కాకినాడ నగరం ఎన్నడూలేని విధంగా చిన్నపాటి వర్షానికే ముంపునకు గురవుతుందని ముంపు సమస్య నివారణకు అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం దారుణమని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాకినాడ నగరాని స్మార్ట్ సిటీగా ఎంపిక చేసి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేపట్టగా నేడు ప్రజా ప్రతినిధులు కమీషన్ల కక్కుర్తి కోసం కార్పొరేషన్ మరియు స్మార్ట్ సిటీ నిధులను దుర్వినియోగం చేస్తూ ఇష్టానుసారం పనులు చేపడుతూ చిన్నపాటి వర్షానికే డ్రెయినేజీలు మూసుకుపోయి కాకినాడ నగరం ముంపుకి గురయ్యే విధంగా తయారు చేశారని, ఎమ్మెల్యేకు దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ కాకినాడ నగర ప్రజల సమస్యలపై లేదని, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను ప్రజా సంఘాలను బెదిరింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా కార్పొరేషన్ అధికారులు ప్రజాప్రతినిధులు కాకినాడ నగర ముంపు సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, వలివెల రవి అనంత్‌కుమార్, తుమ్మల రమేష్, వమ్ము బాల కామేశ్వరరావు, బంగారు సత్యనారాయణ, గుజ్జు లక్ష్మణావు, చింతలపూడి రవి, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిగా అమరావతినే కొనసాగించాలి

● శావల దేవదత్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల ప్రత్యేక పూజలు

తిరువూరు (చైతన్యరథం) అక్టోబర్ 18: విభజన తర్వాత ఏపీ చిన్న రాష్ట్రం అయ్యిందని, అటువంటి రాష్ట్రానికి మూడు రాజధానులు అవసరమా? అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ నిలదీశారు. వైసీపీ ప్రభుత్వం మోసానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందని విమర్శించారు. ఎన్నికల ముందు అమరావతిని రాజధానిగా ఒప్పుకున్న జగన్.. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల ప్రకటన చేశారని మండిపడ్డారు. రాజధాని కోసం 30 వేల ఎకరాల భూమిని ఇచ్చిన రైతులను జగన్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ.. ఏపీ ప్రజలు మహా ఉద్యమాన్ని నడుపుతున్నారని అన్నారు. రైతుల ఉద్యమాన్ని అడ్డుకోవడానికి అధికారాన్ని అడ్డు పెట్టుకొని అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్రానికి ఒకే రాజధాని అది కూడా అమరావతేనని పేర్కొన్నారు. తెల్లదేవరపల్లి గ్రామంలోని రామాలయం దేవస్థానంలో తెల్లదేవరపల్లి సర్పంచ్ రాయల నాగరాణి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిగా కొనసాగాలని, మరియు అమరావతి రైతుల చేస్తున్న పాదయాత్ర విజయవంతం



కావాలని 101 టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మారేడుమండ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర, మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణుగోపాల్, సీనియర్ నాయకులు దాబా శ్రీను, ఆర్ బి ఎస్ జాతీయఅధ్యక్షుడు గొట్టేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు,రాయల సుబ్బారావు, మోరంపూడి రవి, వడ్లమూడి చంటి, వేగి రాజా, రాయల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

: దామచర్ల జనార్థన్‌రావు



ఒంగోలు (చైతన్యరథం) అక్టోబర్ 18: వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని శ్రేణులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్థన్‌రావు సూచించారు. మంగళవారం నిర్వహించిన క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఒకవైపు ధరల భారం, మరోవైపు పన్నుల మోతతో సామాన్యుడిని చిత్తూచేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని నేతలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూజివీడులో ముద్దరబోయిన పర్యటన



నూజివీడు (చైతన్యరథం) అక్టోబర్ 18: మన-ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 16వ వార్డులో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మండా శ్రీనివాసరావు, సయ్యద్ సబ్బీర్, కెత్తే రాంబాబు, ఆలూరి నాగేశ్వరావు, పొట్లూరి రవి, కౌన్సిలర్స్ దాసరి స్వామి, వేమూరి కృష్ణ, గోళ్ళు దుర్గాదేవి, లక్ష్మీ గౌరీశ్వరి, మాజీ కౌన్సిలర్లు పాదం సత్యనారాయణ, కందపల్లి చెన్నారావు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు తలపంటి రాజశేఖర్, అన్నే నాని, వేమారెడ్డి రామరాజు, వజీర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల నాని, ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు గోగినేని మధు కిరణ్, మైనార్టీ సెల్ నాయకులు షేక్ సుభాని, గోళ్ళ చింతలు, రాయి రంగారావు, షేక్ మునాఫ్, ముళ్ళపూడి రామారావు, కాటూరి దుర్గ ప్రసాద్, షేక్ జిలాని, లాల్ సాహెబ్, నల్లిబోయిన కోటేశ్వరరావు, తురక మాణిక్యాలరావు, తుమ్మలపల్లి అశోక్, మహమ్మద్ హుస్సేన్, తల్లి బోయిన వెంకటేష్, కృష్ణ, పందేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



ఎమ్మిగనూరు (చైతన్యరథం) అక్టోబర్ 18: భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వి జయనాగేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. మంగళశారం నందవరం మండలంలోని కనకవీడు, పెద్దకొత్తిలి గ్రామాలలో పర్యటించిన ఆయన అధిక వర్షాలకు నష్టపోయినా పంటలను పరిశీలించారు. వర్షాల కారణంగా ప్రత్తి, మిరప, మినుము వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఎంతో పెట్టుబడి పెట్టి పండించిన పంట వర్షానికి దెబ్బతినడం బాధాకరంగా ఉందని, ఐదు రోజులుగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాధికారులు, మంత్రులు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతుల్ని ఆదుకోవాలని జయనాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.

# రైతులపై దాడి హేయం

**• ధూళిపాళ్ల నరేంద్రకుమార్**



పొన్నూరు (చైతన్యరథం) అక్టోబర్ 18: అమరావతి రైతులపై వైసీపీ నాయకులు దాడి హేయమైన చర్య అని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. జగన్ రెడ్డి అరాచక పాలనకు దాడి అద్దం పడుతుందన్నారు. నేరస్తుడి పాలనలో రాష్ట్రం నాశనమవుతోందన్నారు. ఎంపీ భరత్, పిల్లి సుభాష్ చంద్రబోస్ ప్రజాప్రతినిధి అనే విషయాన్ని మరిచి వ్యవహరించారని మండిపడ్డారు. పట్టపగలు రైతులపై పెట్రోల్ సీసాలు, బీరు సీసాలు, కర్రలతో దాడి చేస్తున్నా పోలీసులకు పట్టదా అని ప్రశ్నించారు. న్యాయస్థానం అనుమతితో జరుగుతున్న పాదయాత్రకు రక్షణ లేని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఎంపీ మార్గాని భరత్‌తో పాటు దాడిలో పాల్గొన్న వైసీపీ నేతలందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు.

# కబ్జా భూములు కాపాడుకోవడం కోసమే విశాఖకు రాజధాని

**• మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీష్**



అనకాపల్లి (చైతన్యరథం) అక్టోబర్ 18: అధికారంలోకి రాకముందు నుంచే విశాఖను పరిపాలన రాజధాని చేయాలని ఉద్దేశంతోనే జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్ర మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, స్పీకర్ తమ్మినేని సీతారాం వేలాది ఎకరాల భూమిని కబ్జా చేయడంతో పాటు, వేల ఎకరాల భూములు కొనుగోలు చేశారని ఇది ఇన్సైడ్ ట్రేడింగ్‌కి పాల్పడటం కాదా? అని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు నిలదీశారు. రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవాలనే ఆలోచనతో మూడుముక్కలాట ఆడుతూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని అన్నారు. వికేంద్రీకరణ పేరిట జగన్మోహన్ రెడ్డి ఇప్పటి వరకు చేసింది ఉంటే రాష్ట్రాన్ని 26 జిల్లాలుగా మార్చి వాటికి పేర్లు నామకరణ చేయడమేన్నారు. ఏ జిల్లాకి కూడా ప్రత్యేక నిధులు గానీ, అభివృద్ధి గానీ నోచుకోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం వైసీపీ సర్పంచులు రోడ్డున పడే పరిస్థితి తీసుకొచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని వికేంద్రీకరణ పేరుతో పంచాయతీలకు ఇవ్వవలసిన 8,600 కోట్లు వారి ఖాతాలకు జమ చేయకుండా జగన్ రెడ్డి ఖాతాలో జమ చేసుకొని పంచాయతీలు నిర్వీర్యం చేశారని నాగ జగదీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని ప్రాంతాల్లో సమానమైన అభివృద్ధి చేసిన అభివృద్ధిని వికేంద్రీకరణ అంటారని ప్రాంతం అభివృద్ధి చేయడానికి అన్ని ప్రాంతాల్లో అవకాశాలు కల్పించడానికి మూడు రాజధానులు అవసరం లేదన్నారు.

# ఓటర్ పరిశీలన పక్కాగా చేపట్టాలి : కాగిత కృష్ణప్రసాద్



పెడన (చైతన్యరథం) అక్టోబర్ 18: ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పక్కాగా చేపట్టాలని శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణప్రసాద్ సూచించారు. మంగళవారం సాయంత్రం పెడన నియోజక వర్గం బంటుమిల్లి మండలం పెద తుమ్మిడి గ్రామంలో నిర్వహించిన సమీక్షా సమవేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్‌లు హాజరైయ్యారు. ఓటర్ వెరిఫికేషన్‌లో మార్పులు, చేర్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు బోల్లా శ్రీను, ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బోల్లా వెంకన్న, పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు ఇల్లురి లీలా కృష్ణ, ఓరుగంటి వి.వై చలం, యూనిట్ ఇన్‌ఛార్జి పొలడుగు వెంకటేశ్వరరావు, మట్టా బ్రహమ్మ, బట్టు తంబి, కుమార్, బూత్ కన్వీనర్ తలారి సుబ్రహ్మణ్యం, మామిడి అగ్గస్ట్ య్య, తెనాలి సుదాకర్ యార్లగడ్డ రాజేంద్ర ప్రసాద్, మట్టా ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు గాలికొదిలేసిన జగన్‌రెడ్డి



అరకు (చైతన్యరథం) అక్టోబర్ 18: ప్రజా సమస్యలు గాలికొదిలేసి అసత్యాలు చెబుతూ ప్రజల్ని వంచనకు గురిచేస్తున్న జగన్‌రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు మండిపడ్డారు. ఇంత నీచమైన పాలన ఎన్నడూ చూడలేదని, రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. సోమవారం ముంచంగిపుట్టు మండల కర్రీముఖిపుట్టు పంచాయతీలో టీడీపీ శ్రేణులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాలలో కనీసం ఒక సీసీ రోడ్లు, డ్రైనేజ్,మంచినీటి సమస్యలు పరిష్కరించలేని దుస్థితి నెలకొందని పేద ప్రజల కడుపు కొడుతున్న రాష్ట్ర వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు తప్ప ఎక్కడ కూడా ఒక అభివృద్ధి పని జరగటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచే విధంగా పాలన ఉందని పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, బస్సు ఛార్జీలు పెంచి సామాన్య ప్రజలు బ్రతకలేని స్థితి తీసుకొచ్చారని అన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి గద్దె దించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు నీలకంఠ పాత్రో, పెలమల చిరంజీవి, ధనుర్జయ్, అర్జున్, రామన్న, బుద్దన్న, సీతారామ్, జగన్నాధం, మహిళ కార్యకర్తలు అరుణకుమారి, సీతమ్మ, నీలమ్మ, రాజేశ్వరి, సునీత, సోమేశ్, సోమలమ్మ, నాగేష్, గోపాలరావు, ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు దుర్మార్గం : బత్యాల



● రాజంపేటలో టీడీపీ రిలే నిరాహార దీక్ష

రాజంపేట (చైతన్యరథం) అక్టోబర్ 18: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు దుర్మార్గమని, వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బత్యాల చంగలరాయులు డిమాండ్ చేశారు. మంగళవారం కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి కుట్ర పూరితంగా పేరు తొలగించడాన్ని నిరసిస్తూ చంగలరాయులు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్, స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు రల్పించారు. అనంతరం దీక్షలో కూర్చున్నారు. సాయంత్రం దీక్ష చేపట్టిన వారిని నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

● గూడూరులో పార్టీ సమన్వయ కమిటీ సమావేశం



**గూడూరు(చైతన్యరథం) అక్టోబర్ 18:** రాబోయే రోజుల్లో జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ పరిశీలకులు దివి శివరామ్ శ్రేణులకు సూచించారు. నియోజకవర్గం, చిట్టమూరు మండలం, చిట్టమూరు పార్టీ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో మండల నాయకులు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మండల పరిధిలో ఉన్న పట్టభద్రులు ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి మన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపుకు కృషి చేయలన్నారు. మండల స్థాయిలో పూర్తి కాని అనుబంధ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని మండలం నుండి అధిక సంఖ్యలో సభ్యులను చేర్చాలని కోరారు. బాదుడే బాదుడు కార్యక్రమాలు జరగని పంచాయతిలలో కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో అసమర్థత పాలన సాగుతోందని, ప్రభుత్వం ఆధీనంలో ఉన్న కంపెనీలను ప్రయివేట్ వ్యవస్థకు అప్పగిస్తూ కోట్లు వెనకేసుకుంటున్న ప్రభుత్వం, రాజధాని రైతులు త్యాగం చేసిన భూముల్లో రాజధాని నిర్మించడం చేతకగాక మూడు రాజధానులు అంటూ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి పెద్దఎత్తున మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మండల ప్రధాన కార్యదర్శి చిన్నరావు, పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, పార్లమెంట్ సంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి నటశేఖర్, మండల పార్లమెంట్ బీసీ సభ్యులు మురళీధర్, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుండుబోయిన కస్తూరయ్య, సుధాకర్ రెడ్డి, గోపాల్ నాయుడు, గిరినాయుడు, సర్పంచ్ రాజేష్ రెడ్డి, మండల యువత అధ్యక్షుడు వెంకటరమణ, శ్రావణ్, అంకయ్య, మణి, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి రౌడీయిజం ఇక చెల్లదు: ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు (చైతన్యరథం) అక్టోబర్ 18:** రాష్ట్రంలో వైసీపీ దౌర్జన్యాలకు, రౌడీయిజానికి అంతులేకుండా పోయిందని, ఇకపై వారి ఆటలు సాగనివ్వబోమని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హెచ్చరించారు. కందుకూరు పట్టణంలోని 4వ వార్డులో మంగళవారం సాయంత్రం జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పెరిగిన చార్జీలు, ధరలను, ఇతర మోసాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు రౌడీల అవతారం ఎత్తి ప్రజలను పీడించుకు తింటున్నారని, ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న భూములను కబ్జా చేయటం, యజమానులను బెదిరించి సెటిల్మెంట్లు చేసుకుంటూ కోట్లు గడిస్తున్నారని విమర్శించారు. విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి లాంటి ఎంతోమంది నేతలు విశాఖ ప్రజలను భయపెట్టి దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ తప్ప ఇతర పార్టీలు ఉండకూడదన్న ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, ప్రజా సమస్యలపై కనీసం అభిప్రాయాన్ని తెలిపే స్వేచ్ఛకూడా ఇవ్వటం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ఉన్మాద చర్యలతో జనం వణికి పోతున్నారని, వైసీపీ నేతలను తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు.

# ప్రజల్ని పీక్కుతింటున్న జగన్‌రెడ్డి

● చిత్తూరు ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**చిత్తూరు (చైతన్యరథం) అక్టోబర్ 18:** జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల్ని పీక్కుతింటున్నారని, ఒకవైపు ధరల బాదుడు, మరోవైపు పన్నుపోటుతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్సీ దొరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం చిత్తూరు పట్టణంలోని 12వ వార్డులో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ.. సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి లూటీ చేస్తున్నారని, ఇష్టానుసారంగా మద్యం రేట్లు పెంచెడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం మద్యం దుకాణాలు నిర్వహించడం దారుణమన్నారు. తాగుబోతుల్ని తాకట్టుపెట్టిన అసమర్థ ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్‌రెడ్డేనని, భారీగా అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని నిలువునా దోచేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని, ప్రజావ్యతిరేక పాలనపై ప్రజల్లో చర్చ జరిగేలా శ్రేణులు చొరవ చూపాలన్నారు.

# రాష్ట్ర ప్రగతిని నాశనం చేస్తున్న జగన్‌రెడ్డి

● పొన్నూరు బాదుడే బాదుడులో ధూళిపాళ్ళ నరేంద్ర



**పొన్నూరు (చైతన్యరథం) అక్టోబర్ 18:** నిత్యావరసర ధరలు నియంత్రణ చేయలేని, చేతకాని ప్రభుత్వం అధిక పన్నులు, అధికా భారాలు వేసే అర్హత లేదని టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, రాష్ట్ర అర్థిక పరిస్థితి, పేదల జీవన ప్రమాణాలను రోజు రోజుకీ దిగజర్చుతూ పల్లెల ప్రగతిని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ వైఖరికి నిరసనగా చేబ్రోలు మండలం నారా కోడూరు గ్రామ తెలుగుదేశం పార్టీ చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, పొన్నూరు టిడిపి పరిశీలకుడు పెందుర్తి శ్రీనివాస్, చేబ్రోలు మండలం పార్టీ అధ్యక్షుడు మైలారామరాజు, రాష్ట్ర జిల్లా టిడిపి నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, పొన్నూరు పట్టణ, పొన్నూరు మండలం, చేబ్రోలు మండలం టిడిపి నాయకులు నారా కోడూరు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అమరావతి రైతులు, మహిళలపై
వైసీపీ సైకోల దాడి
అమరావతి రైతులపై వాటర్ బాటిల్స్, కుర్చీలు, చెప్పులు విసిరేసిన వైసీపీ శ్రేణులు
ఆంధ్రజ్యోతి
ABN
Tue, Oct 18
BREAKING NEWS
అమరావతి రైతులపైకి
దూసుకొచ్చిన భరత్
BREAKING NEWS
బరి తెగించిన వైసీపీ
ఎంపీ భరత్
రైతుల పాదయాత్రకు వ్యతిరేకంగా వైసీపీ బహిరంగసభ
BREAKING NEWS
రాజమండ్రిలో వైసీపీ
హేయమైన చర్య